@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన మీ.. వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శుక్రవారం 6 ఫిబ్రవరి 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

మీ వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

## నదుల అనుసంధానం జరగాలి

# ప్రతీ ఎకరాకు నీరందాలి






- సంఘాల ప్రతినిధులే ఇంజనీర్లుగా మారి నీటి నిర్వహణను చేపట్టాలి
- 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- నీటి వినియోగదారుల సంఘాల సమావేశంలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

నదుల అనుసంధానం జరగాలి, ప్రతీ ఎకరాకు నీరందించటమే భూమాతకు ఇచ్చే మనమిచ్చే జలహారతి అని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతిలో గురువారం నిర్వహించిన నీటి వినియోగదారుల సంఘాల సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. గతంలో నీటి పరిరక్షణ కోసం వాటర్ షెడ్ డెవలప్మెంట్ చేశాం. అడవుల చుట్టూ కాంటూర్ ట్రెంచ్ లు తవ్వి, ప్రతీ చోటా భూగర్భజలాలు పెంచే ప్రయత్నం చేశాం. 201924లో తిరుమలలో లడ్డూ ప్రసాదాన్ని గత పాలకులు కల్తీ చేశారు. రసాయనాలు కలిపి దాన్ని నెయ్యిగా సరఫరా చేశారు. మహాపాపం చేసి భగవంతుడి పట్ల ఘోర అపచారం చేశారు. రూ.20 లక్షల కోట్ల మేర పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఆ పరిశ్రమలన్నింటికీ నీళ్లు ఇవ్వాల్సి ఉంది. వ్యవసాయానికి 900 టీఎంసీలు, పరిశ్రమలకు 40 టీఎంసీలు, తాగు నీటి కోసం 200 టీఎంసీల నీరు అవసరం. ప్రతీ ఏటా 1300 టీఎంసీల నీటితో మన రాష్ట్ర అవసరాలు తీరతాయి. 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయి. వీటన్నిటిలో 1300 టీఎంసీలకుపైగా నీటిని నిల్వ చేసుకోగలం. ఈ ఏడాది 862 టీఎంసీల నీళ్లు మన జలాశయాల్లో జల కళతో - మిగతా 3లో



## కాంగ్రెస్‌కు ఒక లక్ష్యం, ప్రణాళిక లేదు

- రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగం
- దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు
- 'ఎన్డీయే హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది
- దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది
- దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు
- గతంలో భారత్‌తో ఒప్పందానికి పలు దేశాలు ముందుకు వచ్చేవి కాదు
- దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు




## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు

- అసెంబ్లీలో మమతా బెనర్జీ కీలక ప్రకటన
- సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- బీఎస్ఎఫ్ అధికార పరిధి నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

## కుట్రతోనే ప్రధాని సీటును కాంగ్రెస్ ఎంపీలు చుట్టుముట్టారు

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
- భద్రత దృష్ట్యా సభకు రావద్దని ప్రధానికి సలహా ఇచ్చా
- ప్రతిపక్షాలకు చెందిన మహిళా ఎంపీలు ప్రధాని సీటు ముందు నిల్చొని నిరసన తెలిపారు
- 'కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి ఊహించని సంఘటనకు పాల్పడవచ్చుని నాకు విశ్వసనీయ సమాచారం అందింది



# 'ఏఐ4 ఏపీ పోలీస్'తో నూతన ప్రాజెక్ట్




- ఇకపై త్వరగా కేసుల పరిష్కారం.. ఆరు నెలల్లో అన్ని జిల్లాల్లో అమలు
- మూడు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసి 8 మాడ్యుల్స్ అమలు ప్రారంభించిన డీజీపీ
- నేర పరిశోధన, కేసులను త్వరగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందన్న హరీష్ కుమార్ గుప్తా
- 'ఏఐ4 ఏపీ పోలీస్' ప్రాజెక్ట్‌లో ఎనిమిది మాడ్యూల్స్ కీలకం కానున్నాయి

**అమరావతి**

పోలీసింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతికతను జోడిస్తున్నారు. "ఏఐ4 ఏపీ పోలీస్" పేరుతో నూతన ప్రాజెక్ట్‌ను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రారంభించారు. మూడు జిల్లాల్లో ఈ పైలెట్ ప్రాజెక్ట్‌ను అమలు చేయనున్నారు. నేర పరిశోధన, కేసులను త్వరగా పరిష్కరించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగపడుతుందని డీజీపీ అన్నారు. - మిగతా 3లో



## బొగ్గు గనిలో పేలుడు.. 10 మంది మృత్యువాత

- మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు
- ఘటనలో 10 మంది కార్మికులు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

# కల్తీ నెయ్యి దోషుల్ని వదిలిపెట్టం

- తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వలేదు
- భగవంతుడి మీద పగ పట్టిన వారు మట్టికొట్టుకుపోతారు
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**అమరావతి**

కల్తీ నెయ్యి కేసులో దోషుల్ని వదిలిపెట్టం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. గురువారం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయంలో బిజెపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశం అయ్యారు. అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.. ఏడుకొండలవాడికి రెండు కొండలు చాలు అన్న ఆలోచనా విధానం నుంచి, శ్రీ వెంకటేశ్వరస్వామికి ఉన్నది రెండే కొండలు అన్న వారసత్వం నుంచి - మిగతా 3లో



## అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన

- పీయూష్ గోయల్
- రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన
- ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని వెల్లడి
- మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందన్న పీయూష్ గోయల్

# జీవనోపాధి ప్రణాళికలను సిద్ధం చేయండి

- అధికారులను ఆదేశించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- సెర్ప్ఎఫ్.పి.ఓల నిర్మాణం, వాటి బలోపేతం, ప్రస్తుత స్థాయిని అంచనా వేసేందుకు ఒక ప్రత్యేక 'టూల్' అభివద్ధిపై చర్చ
- విజయవంతమైన ఎఫ్.పి.ఓల కేస్ స్టడీలను వీడియో డాక్యుమెంటరీలుగా రూపొందించాలి
- సూచించారు. ఎన్.జి.ఓల పురోగతిని సమీక్షించడానికి ఒకే రకమైన ఫార్మాట్‌ను రూపొందించాలి

**అమరావతి**

గ్రామీణ జీవనోపాధుల అభివద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలను రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో అనుసంధానం చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం విజయవాడలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ప్రధాన కార్యాలయంలో ఎఫ్.పి.ఓలకు సాంకేతిక సహకారం అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల (ఎన్ జి వోల) ప్రతినిధులు, సెర్ప్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం - మిగతా 3లో



# ప్రేరణాత్మక ప్రసంగకర్త బీకే శివాని సిస్టర్ ఆధ్యాత్మిక మానసిక అవగాహన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**కోరుకొండ ఫిబ్రవరి 5 (మీ వార్త ప్రతినిధి)**ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఐశ్వర్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఖ్యాతి గాంచినప్రేరణాత్మక ప్రసంగకర్త బీకే శివాని సిస్టర్ ఆధ్యాత్మిక మానసిక అవగాహన కార్యక్రమాన్ని 8వ తేదీ ఆదివారంన సాయంత్రం 5.30 గంటల నుండి 7.30 గంటల వరకురాజమండ్రి, హుకుంపేట జంక్షన్ డీ-మార్ట్ సమీపంలో నిర్వహించ బడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రాంగణంలోఈ కార్యక్రమాన్నిఆనందం మీ చేతుల్లో" అనే అంశాన్ని ఎంపికచేసినట్లు వారు తెలిపారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో ఎదురవుతున్న మానసిక ఒత్తిడి,భావోద్వేగ కలతలు, డిప్రెషన్, కుటుంబ వ్యక్తిగత సంబంధాలలో ఏర్పడుతున్న సమస్యలకు ఆధ్యాత్మిక దృష్టితో సరళమైన, ఆచరణీయమైన పరిష్కార మార్గాలను బీకే శివాని సిస్టర్ ఈ ప్రసంగంలో వివరించనున్నారని తెలిపారు.రాజయోగ ధ్యానం ద్వారా మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం, ఆలోచనల శక్తిని సద్వినియోగంచేసుకోవడం, సంతోషాన్ని మన చేతుల్లోనే ఎలా ఉంచుకోవచ్చో ఈ కార్యక్రమం ద్వారా అవగాహనకలుగుతుందని పేర్కొన్నారు.బీకే శివాని సిస్టర్ గత 27 సంవత్సరాలుగా రాజయోగ ధ్యాన సాధకురాలిగా ఆధ్యాత్మిక సూత్రాలను ఆచరణలో అమలు చేస్తూ ప్రజలకు మార్గదర్శనం చేస్తున్నారు. అవేకనింగ్ విత్ బ్రహ్మకుమారీస్అనే ప్రముఖ టెలివిజన్ కార్యక్రమం ద్వారా 17 సంవత్సరాలకు పైగా కోట్లాదిమందికి మానసిక శాంతి, ఆత్మవిశ్వాసం సానుకూల జీవన దృక్పథాన్ని అందించారన్నారు. ఆమె చేసిన విశిష్ట సేవలకు గాను 2014లో ఉమెన్ ఆఫ్ ది డికేడ్ కచీవర్స్ అవార్డు, 2017 వరల్డ్ పిచ్యార్టిక్ అసోసియేషన్ ద్వారా గుడ్ విల్ అంబాసిడర్ గా నియామకం, 2019లో భారత రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ చేతుల మీదుగా "నారి శక్తి పురస్కారం" అందుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, వైద్యులు, మహిళలు, తల్లిదండ్రులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాపిత బ్రహ్మకుమారీస్, రాజమండ్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రవేశం ఉచితం కావున, రాజమండ్రి, పరిసర ప్రాంతాల ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



# ప్రజా ప్రతినిధులు దరఖాస్తులు పోరాటమే గుర్తేడు మండలం

## మండలం నుండి గిరిజనులకు సకాలంలో ప్రభుత్వ సేవలు..
## నూతన ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభోత్సవం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే...






**వై.రామవరం,ఫిబ్రవరి 5(మీ వార్త ప్రతినిధి):** మారుమూల గిరిజన ప్రజలకు వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు సకాలంలో అందించే విధంగా నూతన గుర్తేడు మండలమును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని పోలవరం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు.గురువారం గుర్తేడు నూతన ప్రభుత్వ కార్యాలయలు ప్రారంభోత్సవానికి పోలవరం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్,రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ శతాబ్దాల కాలం నుండి ఈ మారుమూల గిరిజనులకు ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు అనేకసార్లు దరఖాస్తులు ద్వారా తెలియజేయడం జరిగిందని ఈ దరఖాస్తుల పోరాటమే నూతన మండల కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ ప్రాంత గిరిజన ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వివిధ రకాలైన సేవలు సకాలంలో అందించే విధంగా నూతన మండల కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.నెట్వర్కు సౌకర్యం ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా సెల్ టవర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో రోడ్లు సరిగా లేకపోవడం, సరైన త్రాగునీరు లేకపోవడం ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించి గుర్తేడు, ధారగడ్డ, పాతకోట, బొడ్డగండి, కానివాడ గ్రామ సచివాలయాలకు సంబంధించిన ప్రజలు వివిధ రకాలైన సేవలు అందించే విధంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ మండలానికి సుమారు 300 మందితో ఇక్కడ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ నూతన మండలానికి వై రామవరం తాసిల్దార్ వేణుగోపాల్ ను,మండల పరిషత్ అధికారి కె.బాపన్న దొర ప్రస్తుతం ఇన్చార్జి బాధ్యతలను ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ నూతన మండలమును అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. గతంలో చాపరాయి గ్రామంలో 16 మంది చనిపోవడం జరిగిందని అదేవిధంగా చాపరాయి గ్రామంలో త్రాగునీరు, అంగన్వాడి కేంద్రం పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో 13 రోజులలో చాపరాయి గ్రామానికి ఫైబర్ నెట్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంత అభివృద్ధికి అదేవిధంగా గిరిజన ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి పెట్టారని ఆయన అన్నారు. ముఖ్య అతిథులకు ధారగడ్డ గ్రామంలోని గుర్తేడు గ్రామంలోని 5 పంచాయతీలకు సంబంధించిన ప్రజలు,ప్రజా ప్రతినిధులు గిరిజన నృత్యాలతో,డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలకడం జరిగింది. అదేవిధంగా గుర్తేడు పంచాయతీ సర్పంచ్ గొర్లె దుశ్యాంతుడు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులకు సాలువలతో పుష్పగుచ్చాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై.రామవరం మండలం ఎంపీపీ కే ఆనంద్, సర్పంచులు గొర్లె రేవతి, సంధ్యారాణి, శిల్పారాణి, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, జోగి రెడ్డి, విశ్వమ్మ, ఎస్ లక్ష్మి, కే రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్, ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు, డిఎంహెచ్వో పి.సరిత, సిడిపిఓ శాంతి కుమారి,ఎపీడీ వెలుగు దేగలయ్య, ఏడిఏ రామ్మోహన్, ఎంపీడీవో కే బాపన్న దొర, తాసిల్దార్ వేణుగోపాల్, ఉమ్మడి నాయకులు స్వప్న కుమారి,శేషు, దుర్గాప్రసాద్ డి సువర్ణ కుమార్, అనంత మోహన్, ఎస్ బాపిరాజు, గొర్లె శ్రీకాంత్, ఏవో లక్ష్మణ్, పాలగడ్డ కృప రత్నం తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్‌కు ఒక లక్ష్యం, ప్రణాళిక లేదు

**ఢిల్లీ:** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకిస్తూ విపక్షాల వాకౌట్ చేశాయి. మరోవైపు.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై ప్రధాని మోదీ సెటైరికల్ కామెంట్స్ చేశారు. మీరు కూర్చునే నినాదాలు చేయొచ్చు అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.
రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా.. విపక్ష పార్టీల ఎంపీలు నిరసనతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే కూడా లేచి నిలబడి నిరసనలు తెలిపారు. దీంతో, మోదీ... వయసు రీత్యా ఖర్గే కూర్చుని నిరసనలు చేపట్టొచ్చని మోదీ అన్నారు. అనంతరం, రాజ్యసభ నుంచి విపక్ష నేతలు వాకౌట్ చేశారు. ముందు నన్ను మాట్లాడనివ్వాలంటూ విపక్షాలకు ప్రధాని మోదీ సూచించారు. మరోవైపు.. రాజ్యసభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఎన్డీయే హయాంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుంది. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. గతంలో భారత్‌తో ఒప్పందానికి పలు దేశాలు ముందుకు వచ్చేవి కాదు. దేశం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ పనిచేయలేదు. కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఒక విజన్ లేదు. ఎన్డీయే హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. మా హయాంలో అనేక సంస్కరణలు చేపట్టాం.
కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో



విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి ఒక ఆలోచనా విధానంగానీ, దూరదృష్టి గానీ, ఎలాంటి ప్రణాళిక గానీ లేవని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని సమాధానం ఇచ్చారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీరుపైనా మండిపడ్డారు. తాను ప్రసంగిస్తున్న సమయంలో ఖర్గే సహా విపక్ష నేతలు నినాదాలు చేయడంతో ప్రధాని మోదీ ఈ విధంగా స్పందించారు. ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకించిన విపక్ష సభ్యులు.. దేశంలో నియంతృత్వం నడవదంటూ నినాదాలు చేశారు. సభ్యుల నిరసన మధ్యే ప్రధాని మోదీ తన ప్రసంగం కొనసాగించారు. ఈ క్రమంలోనే విపక్ష సభ్యులు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్లాన్ చేసినట్లు తెలిసిందని స్పీకర్ ఓంబిర్లా పేర్కొన్నారు. విపక్షాల నిరసనల దృష్ట్యా ప్రధాని మోదీని సభకు రావొద్దని తానే సూచించానని ఆయన చెప్పారు. కాగా లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం సిగ్గుచేటని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.
భారత్ తొమ్మిది దేశాల్లో ట్రేడ్ డీల్ చేసుకుంది. అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొవడానికి దేశం సిద్ధంగా ఉంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇటీవలి కాలంలో దేశం శరవేగంగా పురోభివృద్ధి సాధిస్తోంది. అన్ని వర్గాల్లో మార్పు కనిపిస్తోంది. 27 దేశాలు, ఈయూతో అనేక ఒప్పందాలు చేసుకున్నాం' అని చెప్పుకొచ్చారు.
రాష్ట్రపతిని విపక్షాలు దారుణంగా అవమానించారు. దేశ అత్యున్నత పదవిని విపక్షాలు అవమానించాయి. దేశ అత్యున్నత పదవిని, రాజ్యాంగాన్ని, ఆదివాసీలను అవమానించారు. లోక్‌సభలో విపక్షాల ప్రవర్తన నన్నెంతో బాధపెట్టింది. స్పీకర్ కుర్చీలో కూర్చున్న దళితులను విపక్షాలు అవమానించాయి. అసోం ప్రజలు ఈ అవమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేరు. కాంగ్రెస్ యువరాజు ఓ ఎంపీని ద్రోహి అన్నారు. అతనికి గర్వం తలకెక్కింది. కాంగ్రెస్ నుంచి ఎంతో మంది పార్టీని వీడారు. బిట్టు సిక్కు కావడంతో అతడిని అవమానించారు. సిక్కుల పట్ల ఎంత ద్వేషం ఉందో వారి మాటల్లో కనిపించింది అని మండిపడ్డారు.

## కుట్రతోనే ప్రధాని సీటును కాంగ్రెస్ ఎంపీలు చుట్టుముట్టారు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీలు కుట్రతోనే ప్రధాని మోదీ సీటును చుట్టుముట్టారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆరోపించారు. అందుకే ఆయన భద్రత దృష్ట్యా సభకు రావద్దని ప్రధానికి సలహా ఇచ్చానని చెప్పారు. దీంతో ప్రసంగాన్ని మోదీ రద్దు చేసుకున్నారని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై ప్రధాని మోదీ లోక్‌సభలో బుధవారం ప్రసంగించాల్సి ఉన్నది. అయితే దీనికి ముందు సభలో గందరగోళం చెలరేగింది. ప్రతిపక్షాలకు చెందిన మహిళా ఎంపీలు ప్రధాని సీటు ముందు నిల్చొని నిరసన తెలిపారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ వాయిదా పడింది. కాగా, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ సంఘటనపై సభలో గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎంపీలు తన చైర్‌ను చుట్టుముట్టి దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఎంపీలు గందరగోళం సృష్టించడానికి ప్రయత్నించవచ్చని తనకు ముందే సమాచారం ఉన్నట్లు తెలిపారు. 'కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి ఊహించని సంఘటనకు పాల్పడవచ్చని నాకు విశ్వసనీయ సమాచారం అందింది. అలాంటి సంఘటన జరిగి ఉంటే, అది దేశ గౌరవానికి తీవ్ర నష్టం కలిగించి ఉండేది. అందుకే ప్రధానమంత్రిని పార్లమెంటుకు రావద్దని నేను కోరా' అని అన్నారు. మరోవైపు రాజకీయ విభేదాలను స్పీకర్ కార్యాలయం వరకు తీసుకురావడం ఈ సభ సంప్రదాయం కాదని స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. లోక్‌సభలో బుధవారం జరిగిన సంఘటన పార్లమెంటు చరిత్రలో ఒక మాయని మచ్చ అని అన్నారు.

## బొగ్గు గనిలో పేలుడు..
## 10 మంది మృత్యువాత



మేఘాలయలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తాష్ఖె ప్రాంతంలోని ఓ బొగ్గు గనిలో గురువారం పేలుడు సంభవించడంతో, కనీసం 10 మంది కార్మికులు మరణించారు. ఈ దుర్ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వార్తా సంస్థల కథనాల ప్రకారం, గని లోపల ఈ పేలుడు జరగడంతో కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా అసోం రాష్ట్రానికి చెందిన వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన 'ర్యాట్-హోల్' మైనింగ్ వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో బంగ్లాదేశ్‌తో సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. అయితే అంతకంటే ముందు బీఎస్ఎఫ్ అధికార పరిధిని 15 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్లకు పెంచుతూ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సరిహద్దులో కంచె ఏర్పాటును అడ్డుకుంటోందని కేంద్రం, బీజేపీ నేతలు చేసిన ఆరోపణలను ఆమె కొట్టిపారేశారు. బీఎస్ఎఫ్‌తో సహా అన్ని కేంద్ర సంస్థలు, ఏజెన్సీలకు ఇప్పటికే భూమిని అందించామని తెలిపారు. దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మమతా బెనర్జీ అన్నారు. కంచె విషయంలో భూమి అనేది సమస్య కానే కాదని అన్నారు. ఎంత భూమి అవసరమైతే అంత కేటాయిస్తామని, కానీ బీఎస్ఎఫ్ అధికార పరిధిపై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. కంచె విషయంలో కొన్ని వాస్తవాలనే బీజేపీ ప్రజల ముందు ఉంచుతోందని ఆరోపించారు. రాష్ట్రం ఇప్పటికే ఎంత భూమిని ఇచ్చిందనే వివరాలను కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్‌లో చొరబాట్లు ముప్పుగా పరిణమించాయని, కంచె కోసం భూమి కోరుతూ కేంద్రం పలుమార్లు లేఖలు రాసినా ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదని ప్రతిపక్ష నేత సువెందు అధికారి ఆరోపించారు. అయితే చొరబాట్లపై సాక్ష్యాలను చూపించాలని మమతా బెనర్జీ సవాల్ చేశారు. కంచె కోసం ఇప్పటికే కేటాయించిన భూమిలో ముందుగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

## అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన

భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన ఉంటుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. రెండు దేశాల మధ్య జరిగిన అతిపెద్ద ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ఇది మొదటి అంకమని ఆయన అన్నారు. రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన వెలువడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని పీయూష్ గోయల్ అన్నారు. ఈ ఒప్పందానికి సంబంధించి మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందని వెల్లడించారు. ఉమ్మడి ప్రకటన వెలువడిన అనంతరం, భారతదేశంపై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా ఒక కార్యనిర్వాహక ఉత్తర్వును విడుదల చేస్తుంది. మూడు రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడడం తెలిసిందే. అనంతరం ట్రంప్ "భారతదేశానికి చెందిన ఉత్పత్తులపై ఇక నుంచి అమెరికాలో 18 శాతం సుంకాలు మాత్రమే ఉంటాయి" అని పోస్టు చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి ఆమోదం తెలిపినట్టు ప్రకటించారు.

# ఈ నెల 8న అలంపురంలో గో,అశ్వ,గజ సహిత చతుర్వేద పూర్వక భూశాంతి మహా యజ్ఞం



శ్రీ వెంకటరమణ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొలనువాడ పెద కృష్ణంరాజు.



**తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 05 (మీ వార్త ప్రతినిధి)** శ్రీ వెంకటరమణ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 8న గోఅశ్వగజ సహిత చతుర్వేద పూర్వక భూశాంతి మహా యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సంస్థ చైర్మన్ కొలనువాడ పేద కృష్ణంరాజు గురువారం తెలిపారు. వీరంపాలెం బాలా త్రిపుర సుందరీ పీఠం వ్యవస్థాపకులు గరిమెళ్ల వెంకటరమణ.శాస్త్రి పర్యవేక్షణలో ఈ మహాక్రతువును పెంటపాడు మండలం అలంపురం గ్రామంలోని శ్రీ వెంకట రమణ సేవా చారిటబులు ట్రస్ట్ కి చెందిన పవిత్ర స్థలంలో ఈ మహాక్రతువును నిర్వహించనున్నామని చెప్పారు. గ్రామంలోని శివాలయం ప్రాంగణం నుంచి శోభాయాత్రతో ఈ మహా యజ్ఞం ప్రారంభమవుతుందని తెలిపారు. 250 గోవులు,18 అశ్వములు, గజ ధేను, వృషములతో శోభాయాత్ర ప్రారంభమై గణపతి,మహా సుదర్శన, ధన్వంతరి,శ్రీ రుద్ర చండి సర్వదేవత ఆవాహన, అర్చనతోపాటు 60 మంది వేద పండితులతో నవ కుండాత్మక భూశాంతి మహాయాగం, శ్రీ దాస సాహిత్య హరే శ్రీనివాసా భజన బృందంలో 1200 మందితో నృత్యగీతాలాపన వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పలువురు పీఠాధిపతులు, స్వామీజీలు,పలువురు మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు,నాయకులు, అధికారులు హాజరవుతారని తెలిపారు. గ్రామస్తులతోపాటు గూడెం చుట్టుపక్కల గ్రామాల నుంచి హాజరయ్యే భక్తులు కార్యక్రమాన్ని తిలకించటంతోపాటు తీర్థప్రసాదాలను స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని పెద కృష్ణంరాజు వివరించారు.

## 33 వ వార్డు బిజెపితో పార్టీతోనే అభివృద్ధి బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్యరాం.

**వనపర్తి :** వనపర్తి పట్టణంలో ఉన్న కన్నాకాపరమేశ్వరి గుడిని కూల్చడానికి వచ్చిన నాయకులు ఏ విధంగా ఓట్లడుగుతారు.-బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్వనపర్తి మున్సిపాలిటీ లోని 33 వార్డు వల్లబ్ నగర్ బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ వార్డు పర్యటన చేసి ప్రజలను బిజెపి కి ఓటు వేసి గెలిపిస్తే మీ ఇంటికి వచ్చి పని చేస్తా అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుంది అని బిజెపి అభ్యర్థి బచ్చు సౌజన్య రామ్ అన్నారు. కాంగ్రెస్ కల్లిబల్లి మాటలు విని వారి మాటలకు ఓటు వేస్తే వారి ఇంటికి వెల్లి కాంగ్రెస్కు పని చేయాలి గతంలో కూడా ఒకసారి అనుభవం అయింది వారు కాంగ్రెస్ వారు గేటు దగ్గర కూడా రానివ్వరు. ప్రజల యొక్క కష్టసుఖాలను తెలుసుకొని వారికి అండగా ఉంటానని ఈ దేశంలో నరేంద్ర మోడీ చేసిన పథకాలను, భారత దేశ అభివృద్ధిని తెలియ పరచుకుంటూ ఇంటికి ప్రతి ఇంటికి గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. దేశం బాగుండాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని రాబోయే కాలం భారతదేశం మొత్తం బిజెపి కమలం విశ్వసిస్తుందని కాంగ్రెస్ చేసిన మోసపూరిత కుట్రలను తిప్పి కొట్టాలని డబ్బు బలంతో ముందరికి కొస్తున్న అధికార దహనంతోనా ఆరు గారెంటీ అమ్ములు అవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి ఓట్లు వేసుకోవడానికి వస్తుంది కాబట్టి ప్రజలకు తెలియజేసి వారికి నమ్మొద్దని వారి మాటలు నమ్మొద్దని రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు ఒక్కమాట ఒక్కటి కూడా నిజం లేదు కాబట్టి బీజెపి వారికి అవకాశం ఇవ్వకండి బిజెపి బలపరిచిన అభ్యర్థులను కమలం పువ్వుకు ఓటేసి గెలిపించండి అని కోరడం జరిగింది. ప్రజలు కూడా ప్రతి ఒక్కరు ఆదరణతో బిజెపి తప్పకుండా ఓటు వేస్తామని మాట ఇవ్వడం జరుగుతుంది. బిజెపికి ఓటు వేస్తే ప్రశాంతంగా ఉంటామని ప్రజలే తెలియజేస్తున్నారు.

## గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

**హైదరాబాద్ :** తెలంగాణలో గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఈ క్రమంలో తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదలయ్యాయి. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి..కేంద్ర ఆర్థిక శాఖతో సంప్రదింపులు జరపడంతో ఈ నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఈ నిధులు కొత్త ఊపిరి పోయనున్నాయి. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడం, నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో పంచాయతీల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధుల విడుదలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది.

## ఎయిర్ ఇండియా 'నమస్తే వరల్డ్' ఆఫర్లు

ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'నమస్తే వరల్డ్' పేరుతో తీసుకొచ్చిన ఈ ఆఫర్ల కింద విమాన టికెట్‌పై 20 శాతం తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతో దేశీయంగా ప్రారంభ విమాన టికెట్ ధర రూ.1,499గా నిర్ణయించిన సంస్థ..అంతర్జాతీయ రూట్‌లో రూ.5,033కి విక్రయించనున్నది. ఉత్తర అమెరికా, యూరప్, బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల మధ్య నడిచే విమాన సర్వీసులకు ఈ ఆఫర్ వర్తించనున్నది. గురువారం అర్ధరాత్రి లోపు బుకింగ్ చేసుకోనున్న ప్రయాణికులు ఈ నెల 11 నుంచి డిసెంబర్ 31లోగా ఎప్పుడైనా ప్రయాణించవచ్చునని తెలిపింది. బుకింగ్ చేసుకున్న తేదీని మార్చుకునే అవకాశం కూడా ప్రయాణికులకు కల్పించింది.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి

పెంటపాడు గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ.



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం ద్వారా పాఠశాలను బలోపేతం చేయాలని పెంటపాడు గ్రామ సర్పంచ్ ప్రభుత్వ తాడేపల్లి సూర్యకళ పేర్కొన్నారు. పెంటపాడు లోని మోడల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడి పిలుస్తోంది ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ,జనసేన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ కశిరెడ్డి మధులత,ఎంఈఓ లు ఎం శ్రీనివాస్.టీవీ రామకృష్ణ హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలు,రాత పుస్తకాలు,బ్యాగ్ లు,బూట్లు,ఏక రూప దుస్తులు, మధ్యాహ్న భోజన వసతి,అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఆమె అన్నారు. రీజనల్ కో-ఆర్డినేటర్ మధులత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవం గల శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని ఆమె అన్నారు. గ్రామస్తులు ప్రయివేట్ పాఠశాలలో పిల్లలను చేర్పించి,తమ కష్టార్జితాన్ని వృధా చేసుకోకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పెంటపాడు మండల విద్యాశాఖ అధికారులు ఎం. శ్రీనివాస్,టీవీ.రామకృష్ణ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వారి కృషికి నిదర్శనం అన్నారు. మండలంలో విద్యార్థుల నమోదు కార్యక్రమం ఎంతో ఉవ్వెత్తున జరుగుతున్నదని రాబోయే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడాలని మధులత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిరిమామిళ్ల పెద్దిరాజు ఉపాధ్యాయినులు ఎం.పుష్పావతి ఏ.పుష్పరాణి ఎస్. కృపారాణి ఓ.ప్రసన్న మానస,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ చిట్టెమ్మ, అంగన్వాడీ వర్కర్లు సింహాచలం మరియు శిరీష పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి కు బొకే ఇస్తున్న శంకర్రావు తదితరులు..!

ఏలూరుజిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశం



**ఏలూరు జిల్లా మీ వార్త ఇంచార్జ్ జనవరి 5** ఏలూరులో అక్రిడేషన్ కమిటీ సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగిందని కమిటీ సభ్యుడు ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ శంకర రావు తెలిపారు. సమాచారశాఖ జాబితా ప్రకారం దాదాపుగా అన్ని పేర్లు కలెక్టర్, కమిటీ చైర్ పర్సన్ కె. వెట్రి సెల్వి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. గురువారం ఇక్కడ ఆయన సమావేశం వివరాలు వివరిస్తూ అక్రిటిడేషన్ కమిటీ ఏలూరు జిల్లాలో కొన్ని అదనపు సెంటర్లకు ప్రతి పాదన చేయగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. పెండింగ్ పేర్లకు కూడా రెండు రోజులు గడువు ఇచ్చారని ఇంకా ఏమైనా ఉంటే సెకెండ్ లిస్ట్ కి రెడీ చెయ్యమని కలెక్టర్ ఏ డి ని ఆదేశించినట్లు తెలిపారు ఎవరి మీద అయినా కేసులు ఉన్నాయా?అనే అంశంపై విచారణ చేశాక లిస్ట్ ప్రకారం కార్డ్ లు, బస్ పాస్లు ఇస్తామని కలెక్టర్ చెప్పినట్లు శంకర్రావు తెలిపారు. పెట్టీ కేసులు వల్ల ఇబ్బంది ఉండదన్నారని రెండు మూడు రోజుల్లో పోలీస్ వెరిఫికేషన్ పూర్తి చెయ్యాలని ఆదేశించినట్లు చెప్పారు. రైల్వే పాస్ లకోసం కమీషనర్ తో ఎం పి తో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడతానని హామీ ఇచ్చినట్లు శంకర్రావు పేర్కొన్నారు. ఫెడరేషన్ అనుబంధం ఏపీ బి జె ఏ సభ్యుడు పి కళ్యాణ్ కుమార్ అలాగే గుర్తింపు కలిగిన జర్నలిస్ట్ యూని యన్ల సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.వనపర్తిఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి :** వనపర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి,ఎంపీ కాంగ్రెస్ పార్టీనే,నేడు ప్రతిపక్షాలకు ఓటేసిన ప్రయోజనం లేదు.హస్తం గుర్తుపై ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దాం.ఓఒం మేఘారెడ్డితెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయన గురువారం వనపర్తి పట్టణంలోని 12వ వార్డు రాజనగరంలో, వనపర్తి పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాజనగరం 12వ వార్డు అభ్యర్థి అయిన నక్క రాణి రాజు ని, 11వ వార్డు అభ్యర్థి అయిన తులసి తిరుపతయాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారానికి ఆయా వార్డుల్లోకి వెళ్లిన ఎమ్మెల్యే గారికి కౌన్సిలర్ గా పోటీలో ఉన్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో, మంగళహారతులతో, కుంకుమ తిలకం దిద్ది, పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రస్తుతం మూడు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని, రానున్న మరో 5 సంవత్సరాలు కలుపుకొని మొత్తం 8 సంవత్సరాల కాలం కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని అధికార పార్టీకి ఓటేస్తేనే వాడ వాడన అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసి పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. వనపర్తి లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి,నేనున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రిగా. ఎనుముల రేవంత్ రెడ్డి ఉన్నారని. మన ఎంపీగా డా: మల్లురవి ఉన్నారని. కౌన్సిలర్లుగా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఉంటేనే పట్టణాల్లో వేగవంతంగా అభివృద్ధి సాధ్యమవుతుందని.

## మావుళ్ళమ్మ ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం ; ఫిబ్రవరి 5 మీ వార్తా జిల్లా ప్రతినిధి** భీమవరం శ్రీమావుళ్ళమ్మ 62వ వార్షిక మహోత్సవాలకు దేవస్థానం తరుపున నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘానికి రూ 15 లక్షల విరాళాన్ని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) చేతుల మీదుగా గురువారం అందజేశారు. 30 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు రాష్ట్రంలోనే ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. ప్రతి ఏడాది ఉత్సవాలకు దేవస్థానం తరుపున విరాళం అందిస్తారన్నారు. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, చైర్మన్ బోండాడ నాగ భూషణం, పాలకవర్గ సభ్యులు, నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ 20వ విడత చెక్కులను పంపిణీ చేసిన..... ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్




**నెల్లూరు, గూడూరు ఫిబ్రవరి-05 (మీవార్త ప్రతినిధి ) :** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 36 లక్షల 43 వేల 323 రూపాయల- 66 చెక్కులను గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ గురువారం నాడు గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ చుక్కల పంపిణీ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల లోని వివిధ గ్రామాల లబ్ధిదారులు చెక్కులను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ.... కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ గా అమలు చేసామని అన్నారు. అయితే కొందరు వైకాపా నాయకులు పనికట్టుకుని రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతూ ఉంటే వైకాపా నాయకులు అభివృద్ధిని చూడలేక ఓర్వలేక దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ..... అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవడం కోసం ఎమ్మెల్యేని అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని ఎమ్మెల్యే చేసిన సహాయానికి మేము ఎప్పటికీ మర్చిపోమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను నమ్మించి గొంతులు కోశారు అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆస్తులు సంపాదించారు

**ఆది శ్రీనివాస్,ప్రభుత్వ విప్**

**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమం మాదే. తెలంగాణ మేమే తెచ్చాం. తెలంగాణ అంటే బీఆర్ఎస్ పార్టీ . ఇంత కాలం గులాబీ పార్టీ నాయకులు చెప్పుకొని తిరిగారు. సెంటిమెంటును రగిలించి రాజకీయంగా లబ్దిపొందారు. తెలంగాణ ప్రజలను నమ్మించి గొంతులు కోశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆస్తులు సంపాదించారు. మీ బండరాన్ని మా ముఖ్యమంత్రి ఒక్కొక్కటి బయట పెడతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మీ అవినీతి అక్రమాలను తెలంగాణ ప్రజల ముందు ఉంచుతున్నారు. మీ జాతిపిత డ్రామాలను ఒక్క దెబ్బతో మా ముఖ్యమంత్రి పటాపంచలు చేశారు. మా సీఎం దెబ్బకు కల్వకుంట్ల కుటుంబం అల్లాడిపోతుంది. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలుస్తున్నాయన్న భయంతో కేటీఆర్, హరీష్ రావు తెగ చించుకుంటున్నారు. మామ మెప్పు కోసం హరీష్ రావు మా ముఖ్యమంత్రి పైన నోరు పారేసుకుంటున్నాడు. హరీష్ రావు.. బూతుపిత ఎవరో.. జాతిపిత ఎవరో తెలంగాణ ప్రజలకు తెలుసు. తెలంగాణ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని , ఆ తర్వాత అధికార అహంకారంతో కేసీఆర్ మాట్లాడిన భాష బయటకు తీయమంటావా..? నీ మామకు జాతిపిత అని మీకు మీరు బిరుదు ప్రధానం చేస్తే తెలంగాణ ప్రజలు కూడా చప్పట్లు కొట్టాలాఅని ప్రశ్నించారు. అత్తారింటికి దారేది సినిమాలో బ్రహ్మానందం భాస్కరా అవార్డు ఇచ్చుకున్నట్లే ఉంది మీ వ్యవహారం. హరీష్ రావు.. ఎక్కువ నోరు పారేసుకోకు. కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తు ఉర్కుంటారని నువ్వు భావిస్తే అది నీ అజా&ఝునం అవుతుందని అన్నారు

## మారథాన్ ఈవెంట్లలో పాల్గొన్న బండ అనిల్ కానిస్టేబుల్

**బండ అనిల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ బి.మహేష్ గితే**

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలంలోని కొత్త పేట గ్రామానికి చెందిన బండ అనిల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బండ అనిల్ కానిస్టేబుల్ వివిధ రాష్టాలలో నిర్వహిస్తున్న మారథాన్ ఈ వెంట్లలో పాల్గొని ఎంతో మంది యువ సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన బండ అనిల్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ బి మహేష్ గీతే ( ఐపీఎస్ ) అభినందించారు .ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ గితే మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇటువంటి పోటీలలో ప్రావీణ్యం సంపాదించి,రాష్ట్ర, దేశ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బండ అనిల్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ఈ యొక్క మారథాన్ లో పాల్గొనడానికి ప్రధాన కారణం ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని వయసుతో సంబంధం లేకుండా,జాయిన్ రన్నింగ్ వంటివి చేయాలని ఇలా చేయడం వల్ల ఆరోగ్యానికి శారీరకంగా మానసికంగా ఇంకా మేలు జరుగుతుందని, ముఖ్యంగా యూత్ డ్రగ్స్ కి దూరంగా ఉండాలని. అన్నారు అనంతరం ఇటీవల ముంబాయిలో జరిగిన మారథాన్ పోటిల్లో పాల్గొని 42.2 కిలోమీటర్లు 3 గంటల 26 నిముషాలలో,రాజస్థాన్ రాష్టంలో జరిగిన ఇండియా బాడర్ లో అత్యంత చలిలో 100కిలోమీటర్లు 14 గంటలలో చేరుకున్నారు. అలాగే కోల్ కత్తా రాష్ట్రంలో జరిగిన మారథాన్ లో పాల్గొని 25 కిలోమీటర్లు 1గంట 56 నిమిషాలలో చేరుకున్నారు.

# దారకొండ హైస్కూల్లో హెచ్ఎం దౌర్జన్యం మెనూ పై ప్రశ్నించిన విద్యార్థులపై దాడి

**కఠిన చర్యల కోసం గిరిజన సంఘాల డిమాండ్**





**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 5 మీ వార్త ప్రతినిధి** :మండలంలోని దారకొండ ప్రభుత్వ హైస్కూల్లో హెచ్ఎం దౌర్జన్యం వెలుగుచూడడంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ నాణ్యతపై ప్రశ్నించిన విద్యార్థులను హెచ్ఎం తీవ్రంగా కొట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనలో గాయపడిన కొంతమంది గిరిజన విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం.ఘటన తెలిసిన వెంటనే గిరిజన సంఘాల నాయకులు పాఠశాలకు చేరుకొని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సిపిఎం మండల కార్యదర్శి, గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, డిఎల్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మార్కురాజ్ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. "విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు ఇలా దౌర్జన్యానికి పాల్పడటం అత్యంత దారుణం. పిల్లలపై చేయి చేసుకునే ఉపాధ్యాయులకు విద్యాసంస్థల్లో స్థానం ఉండకూడదు" అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.నాయకులు స్టాక్‌రూమ్‌ను పరిశీలించగా పాఠశాలలో ఆహార సరుకుల పరిస్థితి ఆందోళనకరంగా కనిపించిందని తెలిపారు. సుమారు 260 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో కేవలం రెండు కేజీల ఉల్లిపాయలు, ఐదు కేజీల కుళ్లిపోయిన అల్లం, కొద్దిపాటి కాలీఫ్లవర్, క్యాబేజీ మాత్రమే ఉండటం గమనించారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సరుకులు ఉన్నప్పటికీ విద్యార్థులకు సక్రమంగా మెనూ అమలు చేయకపోవడం వెనుక కారణాలేమిటో అధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు మెనూ నాణ్యతపై ప్రశ్నించడం సహజమని, కానీ వారిపై శారీరకంగా దాడి చేయడం క్షమించరాని తప్పిదమని నాయకులు పేర్కొన్నారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి బాధ్యుడైన హెచ్ఎంను సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల్లో పర్యవేక్షణను బలోపేతం చేయాలని, మధ్యాహ్న భోజన పథకం అమలుపై తరచూ తనిఖీలు నిర్వహించాలని గిరిజన సంఘాల నాయకులు సూచించారు. విద్యార్థుల భద్రత, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఈ ఘటనపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గిరిజన విద్యార్థుల మరణాలు ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న అరాచకాలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## క్యాన్సర్ తో పోరాడుతూ మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,ఫిబ్రవరి 5** అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఇటీవల క్యాన్సర్ తో పోరాడి మరణించిన 10 వ తరగతి విద్యార్థిని కమ్మసత్తి శాంతి సంస్మరణ సభ ఆమె స్వగ్రామం మాగాం లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సూర్య కుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించి ఆమె కుటుంబసభ్యులకు రూ.26,500 విరాళం అందజేశారు.

## అమరావతి లో మన నీరు- మన భవిష్యత్తు... సాగునీటి సంఘాల ప్రతినిధులతో బహిరంగ సభ



**అమరావతి : ఫిబ్రవరి 5 మీ వార్తా జిల్లా ప్రతినిధి** మన నీరు- మన భవిష్యత్తు సాగునీటి సంఘాల పాత్ర పై అమరావతిలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరగబోయే సాగునీటి సంఘాల ప్రతినిధుల సభకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని సాగు నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో పాలకొల్లు లోని మంత్రిగారి కార్యాలయం నుంచి బయలుదేరి వెళ్లడం జరిగింది.

## మాజీ మంత్రి మాగంటి బాబు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వలవల బాబ్జి.



**తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 05 (మీ వార్త ప్రతినిధి)** మాజీ మంత్రి,పార్లమెంట్ మాజీ సభ్యుడు మాగంటి (వెంకటేశ్వరరావు) బాబు పుట్టినరోజు సందర్భంగా ఏలూరు లోని ఆయన నివాసంలో ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం చైర్మన్ వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి) కలిసి పుష్పగుచ్చం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.మాగంటి బాబు దంపతులను బాబ్జి శాలువాతో సత్కరించారు.

# మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగించాలి

**సీపీఎం జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు,డిమాండ్.**



**అనంతగిరి ఫిబ్రవరి 5 ( మీ వార్త విలేకరి )** సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం సీపీఎం పార్టీ అనంతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంఘం కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా అనంతగిరి సిపిఎం జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు,మాట్లాడుతూ జాతి పిత మహాత్మాగాంధీ మీద దురుద్దేశంతో ఉపాధి హామీ పేరు మార్పు చేశారని తెలిపారు.2005 సంవత్సరం లో కమ్యూనిస్టుల ఒత్తిడితో యూపిఎ 1 ప్రభుత్వం వలస కూలి అరికట్టాలని గ్రామ ప్రాంతంలో పేదరికం నిర్మించాలని ఉద్దేశంతో తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ఈరోజు కేంద్రంలో బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాల అవలంభిస్తుందని అందులోనూ భాగంగానే ఉపాధి హామీ పథకం రద్దు చేసేందుకు కేంద్రం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పథకం కొనసాగించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిల్లో మోస్య,మండల కమిటీ సభ్యులు సోమెల నాగులు,కాకర సింగులు, దీసరి దేముడుమ్మ,స్వాబి కాసులమ్మ,గెమ్మెల భీమరాజు,సమర్ది నాగేశ్వరరావు,శిరగం అప్పలస్వామి జన్ని సుబ్బారావు సోమెల సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటిసంఘాలసమావేశమునకు బయలుదేరిన కోరుకొండ మండల నీటి సంఘాల నాయకులు



**కోరుకొండ ఫిబ్రవరి 5 (మీ వార్త ప్రతినిధి)** రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం అమరావతిలో జరిగే నీటి సంఘాల అధ్యక్షులతో నిర్వహించే సమావేశానికి కోరుకొండ మండలం నుండి నీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు, బయలుదేరి వెళ్లారు. అమరావతిలో గురువారం మధ్యాహ్నం ఒంటి గంటనుండి జరిగే సమావేశంలోనీటి సంరక్షణ భద్రత భవిష్యత్తు సాగునీటి సంఘాల పాత్ర దశ దిశ నిర్దేశం,జరిగే సాగునీటి సంఘాల సమావేశమునకు రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో రాజానగరం నియోజకవర్గ శాసన సభ్యులుబత్తుల బలరామకృష్ణ ఆశీస్సులతో బయలుదేరి వెళుతున్నట్లు సంఘ అధ్యక్షులు తెలిపారు. కోరుకొండ మండలం బూరుగుపూడి సమీపం లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అడపా వీరబాబు,పుష్కర కాలువ.డిసి వైస్ చైర్మన్, కొయ్యల మూడి వెంకటేశ్వరరావు పుష్కర కాలువ డబ్ల్యూ ఏ 6 అధ్యక్షులు పోలేపల్లి రామారావు, డబ్ల్యూ ఏ7 అధ్యక్షులు పెదపాటి మారేశ్వరి భీమరాజు డబ్ల్యూ ఏ 4 అధ్యక్షులు, మద్దూరి ముత్యాలరావు డబ్ల్యూ ఏ 6 ఉపాధ్యక్షులు, అడపా సత్యనారాయణ, కోటి పాత్రుని చెరువు నీటిసంఘం అధ్యక్షులు 8 తేలు సూరిబాబు, కోటి పాత్రుని నీటి సంఘం ఉపాధ్యక్షులు 9 గనసాల సురేష్,కోటి కరగట్టు నీటి సంఘం అధ్యక్షులు 10. గంటా త్రిమూర్తులు,కోటి కరగట్టు నీటి సంఘం ఉపాధ్యక్షులు, చదువు ముక్తేశ్వరరావు,పలువురు బయలుదేరినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అండ

**33 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ రూ 17 లక్షల చెక్కులను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు**







**భీమవరం ; ఫిబ్రవరి 5 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అంజిబాబు అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ 17,63,142 ల చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ఇప్పటి వరకు భీమవరం నియోజకవర్గంలో 542 మందికి రూ 4,52, 66,121 లను అందించామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పెండింగ్ నిధులు మంజూరు చేయండి

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి విన్నపించిన తల్లిదండ్రులు**



**నెల్లూరు, రాపూరు, ఫిబ్రవరి-05( మీ వార్త ప్రతినిధి ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా షెడ్యూల్ కులాల విద్యార్థిని, విద్యార్థులకు అమలు చేస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం వలన విదేశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ఒక వరం లాంటిది. ప్రస్తుతం ఈ పథకానికి సంబంధించి 2019 నుండి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి నిధులను ఇంతవరకు పెండింగ్ నిధులు విడుదల కాలేదు. దీనివలన విదేశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టుకోలేక దీనమైన స్థితిలో అయోమయ పరిస్థితులలో ఉన్నారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి కి 2019 నిధులు త్వరగా తన మంజూరు చేసి విద్యార్థులను ఆదుకోవాలని అర్జీ రూపంలో వినిపించడం జరిగింది. ఈ సమస్యకు మంత్రి స్పందించి త్వరలో పెండింగ్ నిధులు మంజూరు చేయడానికి తగు చర్యలను తీసుకుంటానని తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బంటుమిల్లి మండలం కంచడం గ్రామంలో గ్రామ కమిటీలు

**కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ బందారు చంద్రశేఖర్**



**(పెడన మీ వార్త ఫిబ్రవరి 5)** పెడన నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ ఉప్పాల రాము ఆదేశాల మేరకు ఈరోజు బంటుమిల్లి మండలం కంచడం గ్రామం లో గ్రామ కమిటీలు వేయటం జరిగింది.ఈకార్యక్రమం మండలం పార్టీ అధ్యక్షులు శ్రీ ముత్యాల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ బందారు చంద్రశేఖర్ కృష్ణ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శ్రీ తిరుమని శ్రీను పెడన నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు శ్రీ మొహమ్మద్ కమల్ భాష కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ అలీమ్ బంటుమిల్లి మండలం యువజన విభాగం అధ్యక్షులు ఎం.మురళీ ధర్,కంచడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా దాసరి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు,శ్రేయోభిలాషులు**



**నెల్లూరు, గూడూరు ఫిబ్రవరి-05 (మీ వార్త ప్రతినిధి ) :** జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దాసరి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను శ్రేయోభిలాషులు అభిమానులు నడుమ ఘనంగా నిర్వహించారు. గురువారం గూడూరు రెండో పట్టణంలోని ప్రైవేట్ కార్యాలయంలో ఆయన శ్రేయోభిలాషులు అభిమానులు పలు పార్టీల నాయకులు జన్మదిన కేకును కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయనకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ జన్మదిన వేడుకల్లో జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నెంబర్ ఆరవ పర్వతయ, మిజూరు మల్లికార్జున, మీ జూరు మాధవ్, దాసరి అశోక్, మిశ్రా, ఆకుతోట సాయికుమార్, సర్వేపల్లి వెంకటేష్, పసల చిరంజీవి, నాగరాజు, ఆనంద్, శ్రావణ్ బాబు, మొదలగువారు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి,

**సిఐ గోపాలకృష్ణ**



**చింతూరు,ఫిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి :** చింతూరు పోలీస్ వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం కుమ్మురు గ్రామంలో చేపట్టారు.ఈ కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల కృష్ణ ఎస్.ఐ రమేష్ పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సెల్ ఫోన్ లో డబ్బులు వస్తాయని అకౌంట్ నెంబరు,ఆధార్ కార్డు,ఓటీపీ నెంబర్ చెప్పాలని కొంతమంది సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాలోని డబ్బులను కొల్లగొడతారని వారి పట్ల అప్రమత్తంగా ఉండి,ఏమైనా జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.అలాగే మహిళలపై జరుగుతున్న నేరాలపై ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా,వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని,ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని,భద్రతా నియమాలు తెలిసి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ రమేష్,పోలీస్ సిబ్బంది,కుమ్మురు గ్రామ యువకులు,మహిళలు పాల్గొన్నారు

# గ్రామీణ ఉపాధి హామీ చట్టం పాత పద్ధతుల్లోనే కొనసాగించాలి సి.పి.ఎం డిమాండ్





**నెల్లూరు,గూడూరు ఫిబ్రవరి-05 (మీ వార్త ప్రతినిధి ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పాత పద్ధతు ల్లోనే కొనసాగించాలని, రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా నెల్లూరు జిల్లా గూడూరులో గురువారం రోజు పాత బస్టాండ్ టవర్ క్లాక్ సెంటర్ నుండి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టాన్ని వ్యతిరేకించండి--పని హక్కును కాపాడుకుందాం, అంటూ వినాదాలు చేస్తూ... నిరసన ర్యాలీ గా బయలుదేరి గూడూరు తహసిల్దార్ కార్యాలయము ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. గూడూరు సి.పి.ఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు,పేద రైతులకు ఇతర వృత్తిదారులకు,పని కల్పించి ఆకలి చావుల నివారణకు వలసలు తగ్గించడానికి 2005 లో వామపక్ష పార్టీల కృషితో ఈ పథకం అమలులోకి వచ్చిందని ఈ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ స్థానంలో "వి.బి.జీ. రాశీ.జీ.స్కీం' 'కొత్త చట్టం రాష్ట్రానికి భారం కార్పొరేట్లకు లాభం చేకూరుస్తుందని, కొత్తగా తెచ్చిన ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని, అలాగే కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా మార్చి అమలు చేస్తున్నారని, కావున రద్దు చేసిన కార్మిక చట్టాలను పునర్దించాలని వారు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెను వ్యవసాయ,కార్మిక, రైతు,మహిళా సంఘాలు ఇతర ప్రధాన సంఘాలన్నీ ఏకమై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గూడూరు తహసిల్దార్ ఆర్.వి.ప్రసాద్ కు నాయకులు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు సి.పి.ఎం పార్టీ సీనియర్ నాయకులు టి.వెంకటరామి రెడ్డి, బి.వి రమణయ్య,అడపాల ప్రసాద్, గండికోట మధు,ఎంబేటి చంద్రయ్య,ధారా కోటేశ్వరరావు, వి.భాస్కర్ రెడ్డి,పుట్టా శంకరయ్య,బి.నారాయణ ఎన్. వెంకటరమణ, భూలోక మురళి, జి.మణి నరసింహులు డి. మహేంద్ర బి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ మాఫియా పై ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు

ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రి లో పెట్టుబడులు పెట్టకండి




**కాకినాడ ఫిబ్రవరి 5 న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** సిపిఐరాష్ట్రసమితిసమావేశాలు ఈనెల16 నుండి 18 వ తేదీ వరకు కాకినాడ కల్పనా సెంటర్ సూర్య కళామందిర్ లో జరగనున్నాయని ఈ సమావేశాలకు సిపిఐ జాతీయ కార్యదర్శిలు కే రామకృష్ణ పల్లా వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య తో పాటు గా రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు గురువారం ఉదయం స్థానిక పొనమండ రామచంద్ర రావు భవన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం తోకల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి మధు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ మాఫియా అరికట్టాలని ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల 14న రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఫార్మసిస్ట్ కంపెనీలు ,మెడికల్ షాపులపై ప్రభుత్వం నియంత్రణ లేదని విచ్చలవిడిగా ఎవరికి తోచిన విధంగా వారు మందులను అమ్మవేస్తూ సామాన్య ప్రజలను పీక్కుతింటున్నారని దీనిపై సిపిఐ రాష్ట్ర నాయకత్వం పూర్తిగా దృష్టి కేంద్రీకరించి ఈ మెడికల్ మాఫియా పై ఆందోళనకు పిలుపునిచ్చిందని అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మధు కోరారు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇప్పటివరకు ప్రైవేటు భాగస్వామ్యం కోసం ఏ కార్పొరేట్ వ్యక్తులు ముందుకు రాలేదనిదీనిని స్వాగతిస్తున్నామని ప్రైవేటు వ్యాపార వర్గాలు ప్రభుత్వం మెడికల్ కళాశాలలో పెట్టుబడులు పెట్టకూడదని ఇది ప్రజల మెడికల్ విద్యకుసం బంధించిన విషయమని. అన్నారు ఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బాడకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ సత్యనారాయణ పప్పు ఆదినారాయణసహకారామకృష్ణ శాఖ రామకృష్ణ ఏ భవాని తదితరులు పాల్గొన్నారు

## దాట్ల సుబ్బరాజు జన్మదినం సందర్భంగా మురమళ్లలో మెగా రక్తదాన శిబిరం



**ఐ.పోలవరం ఫిబ్రవరి 5 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండ లం మురమళ్ల లో ఈ నెల 9 న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యం లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి రక్త దానం చేసారు.జిల్లాలో పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు.సుమారు 500 వందల మంది వరకూ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్,నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు యాళ్ల ఉదయ్, ముమ్మిడివరం గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ కుంచె శ్రీను కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పాత విధానాన్ని కొనసాగించాలి




**చింతలపూడి, పిబ్రవరి 5 ( మీ వార్త విలేఖరి)**ఉపాధి హామీ పథకం పాత విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార ఆందోళనలో భాగంగా రెండో రోజు గణిజర్ల గ్రామంలో ప్రచార ఆందోళన కొనసాగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు మాట్లాడుతూ కుటుంబ జాబు కార్డు తో నిమిత్తం లేకుండా ప్రతి వయోజనకునికి విడిగా జాబ్ కార్డ్ ఇవ్వాలని పని అడిగిన వారికి 200 రోజులు పని కల్పించి రోజు కూలి 700 రూపాయలు ఇవ్వాలని సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలని ఉపాధి హామీలో యంత్రాలను కాంట్రాక్టర్లను నిషేధించాలని మెట్ల వ్యవస్థ తీసుకువచ్చి వారికి గుర్తింపు కార్డులు అందజేసి రోజుకు ఐదు రూపాయల పారితోషికం వాళ్లని ఉపాధ్యాయిని పని చేసే క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు ఆపాలని వారి కుటుంబ జీవనం నిమిత్తం నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించాలని కోరుతూ ఉపాధి కూలీలకు నష్టం చేసే విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ ఈనెల తొమ్మిదో తేదీన ఏపీఓ ఆఫీస్ ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా మీరు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖకార్యదర్శి బోయ రాఘవరావు డోలా రాజేష్ బోయ నాగరాజు బోయ ఆంథోని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాజు లాజరు చేపల మడుగు దేవారం చికాగోలు రాఘవులు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని

ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి, రోజుకు రూ.600 కూలి వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ,,

సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం,,



**పాయకరావుపేట, ఫిబ్రవరి, ఎస్.రాయవరం, మీ వార్త ప్రతినిధి.**ఈ రోజు ఆర్డీవో కార్యాలయం ఎదుట సి.పి.యం. పార్టీనిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఆర్డీవో కార్యాలయంలో డీఏఓ నాగరాజుకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ,పేద కూలీల హక్కులను కాలరాస్తున్నాయని సిపిఎం పార్టీతీవ్రంగా విమర్శించారు. ఉపాధి నిధులు కేటాయించకపోవడం, పని దినాలు తగ్గించడం, కూలి వేతనాలు పెంచకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవనం అస్తవ్యస్తంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ చట్టం పేదలకు జీవనాధారమని, అలాంటి చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని సిపిఎం పార్టీ స్పష్టం చేసింది. తక్షణమే 200 రోజుల పని కల్పించి, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు రూ.600 కూలి వేతనం అమలు చేయాలని డిమాండ్ చేసింది. పేద కూలీలకు అండగా నిలబడి, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఎం మేనని ,,ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వాలు స్పందించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, మనబాల రాజేష్ నాయకులు మహేష్, నవీన్ మాధవ్, అప్పలరాజు కార్యకర్తలు, ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జోనుబోయిన వెంకటేశ్వరరావు నీ పరామర్శించిన మేము సైతం మిత్ర బృందం సభ్యులు ..!

పెన్షన్ పదిహేనువేలకు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

మానవతా దృక్పథంతో ఆదుకోవాలని దాతలకు వేడుకోలు..!



**ఏలూరు జిల్లా మీ వార్త ఇంచార్జ్ జనవరి 5** ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై నాలుగు సంవత్సరాలుగా మంచానికే పరిమితమై ప్రభుత్వం గానీ దాతలు గాని స్పందిస్తారని ఏదో విధంగా తనను ఆదుకుంటారని దీనంగా ఎదురుచూస్తున్న కొరివి రామన్నపాలెం గ్రామానికి చెందిన జోనుబోయిన వెంకటేశ్వరరావును మిత్రుల ద్వారా సమాచారం తెలుసుకుందాం మేము సైతం మిత్ర బృందం సభ్యులు గురువారం నాడు వెంకటేశ్వర అని కలిసి పండ్లు అందజేసి పరామర్శించారు తన ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ నలభై రెండు సంవత్సరాల వయసున్న జోనుబోయిన వెంకటేశ్వరరావు నాలుగు సంవత్సరాల క్రితం చెట్ల కొమ్మలు కటింగ్ చేస్తూ హై టెన్షన్ లైనుకు కొమ్మ తగిలి విద్యుత్ ఘాతానికి గురయ్యాడని చెట్టుపై నుంచి కింద పడటంతో వెంటనే వైద్య చికిత్స చేపించారని అప్పటినుండి ఈ నాలుగు సంవత్సరాలుగా కూడా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బంధుమిత్రుల గ్రామస్తులు సహకారంతో

## జనసేన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు



**తాళ్లపూడి జనవరి 4 (మీ వార్త ప్రతినిధి) :** తాళ్లపూడి గ్రామానికి చెందిన బండారు వెంకటేశ్వరరావు దుర్గమ్మ తనయుడు బండారు భాస్కర్ జన సైనికుడు ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ నేపథ్యంలో కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా మేమున్నాము అంటూ భరోసా ఇస్తూ జన సైనికుల చేయూతతో పట్టణ అధ్యక్షులు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ టి వి రామారావు, తాళ్లపూడి పట్టణ అధ్యక్షులు అయితం మణికంఠ, రావురుపాడు గ్రామానికి చెందిన ఉత్తమ రైతు పుప్పాల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి దూసనపూడి రామాంజనేయులు, వితం నాని, అవుడు కృష్ణ, పూలపల్లి బాలకృష్ణ, మేన్ని సత్తిబాబు దేవన సత్తిబాబు, కొత్తపల్లి గణేష్, నేలపాటి పద్మ, పోకనాటి ముత్యాలరావు, బరిగంటి శ్రీను, పోతుల దుర్గ ప్రసాద్ తదితరులు పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యాన్ని నింపారు.

## సాయి ప్రవల్లికను అభినందించిన బండి రామకృష్ణ



**(మచిలీపట్నం మీ వార్త ఫిబ్రవరి 5)** గ్రూప్ 1 లో ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన మచిలీపట్నం నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ చెందిన సత్యనారాయణ పద్మావతి దంపతుల కుమార్తెలిసాయి ప్రవల్లిక స్వగృహముకు వెళ్లి శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసిన బండి రామకృష్ణ ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ కష్టపడి చదివితే సాధ్యం కానిది లేదని సాయి ప్రవల్లిక నిరూపించిందని విద్యార్థిని విద్యార్థులు సాయి ప్రవల్లికను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు డిప్యూటీ కలెక్టర్ గా ప్రజలకు సేవలందించి మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభిలాషించారు.డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన సాయి ప్రవల్లిక మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయుల ప్రోత్సాహం తన విజయానికి కారణమని అన్నారు విద్యార్థిని విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకుని క్రమశిక్షణతో అభ్యసిస్తే సాధ్యం కానిది లేదని అన్నారు.ఎంతసేపు చదివాము అన్నది ముఖ్యం కాదని చదివిన ప్రతి అక్షరం మన మదిలో నిలిచేలా ఇష్టపడి చదవాలని ఒక్కో సబ్జెక్టు లో ఎక్కువ తక్కువ మార్కులు వచ్చినఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా నిరాశ నిస్పృహకు లోను కాకుండా ఏకాగ్రతతో చదివితే ఉత్తమమైన ఫలితాలను సాధించవచ్చని తెలిపారు తానుచదువు కునేటప్పుడు సమయపాలన చూసుకోలేదని ప్రతి సబ్జెక్ట్ పైపట్టు సాధించానా లేదా అన్నదే ముఖ్యం గా చదివానని సాయి ప్రవల్లిక పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వంపు గడవల చౌదరి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిల్లంకుర్తిపిచ్చయ్య, బుద్దాలపాలెం బ్యాంకు చైర్మన్ కొక్కులక్ష్మణ, డిస్ట్రిబ్యూటరీ కెనాల్ వైస్ చైర్మన్ మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు వాకాలమ్మ తల్లి దేవస్థాన డైరెక్టర్ వేముల వెంకటేశ్వర రావు పెద్ద యాదరసర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు గళ్ళా తిమోతి యూత్ అధ్యక్షులు కూనపరెడ్డి ప్రసాద్ డివిజన్ ఇన్చార్జిలు పినిశెట్టి వేణు మంత్రి పృధ్వి కోలపల్లిగణేష్, సాయి ప్రవల్లిక తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ కు బీరువా బహూకరించిన 2024 25 బ్యాచ్



**తాళ్లపూడి జనవరి 5 (మీ వార్త ప్రతినిధి) :** 2004-2005 పదో బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులచే 15 వేల రూపాయల విలువ చేసే బీరువాను విద్యార్థుల గుర్తుగా స్కూలుకు అందించడం జరిగిందని తాళ్లపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. సుబ్బలక్ష్మి తెలిపారు. (2024 .05) పాఠశాలలో విద్యనభ్యసించి ప్రయోజకులయ్యి తాము చదివిన బడి రుణాన్ని తీర్చుకోవడం సంతోషదాయకమైన విషయమని ఆమె తెలిపారు. అంతేకాకుండా పాఠశాలకు ఇంకేమైనా అవసరాలు ఉంటే తీరుస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ బహూకరణ చేశారని అన్నారు. అనంతరం 2005 పదో తరగతి బ్యాచ్ కు గుర్తుగా పాఠశాలకు జ్ఞాపకను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు అలేఖ్య, పోసిమల్లిక, ప్రకాష్, రాములవ, రాజ శేఖర్, రాజేష్, పోసిబాబు, భాస్కరరావు, వెంకటేష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



**యర్రగొండపాలెం.(మీ వార్త న్యూస్ ఫిబ్రవరి5)** యర్రగొండపాలెం పట్టణంలోని నలంద హైస్కూల్ విద్యార్థులకు ఈరోజు మండల స్థాయిలో నిర్వహించిన ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి బి.వరుణ్ రెడ్డి (తొమ్మిదవ తరగతి), ద్వితీయ బహుమతి ఎమ్ .తేజస్విని(ఏడవ తరగతి) అలాగే డిబేట్ నందు ప్రథమ బహుమతి యస్. జాయ్ షారున్(ఏడవ తరగతి),తృతీయ బహుమతి వై. బ్లేస్సి విశ్వాస్ (తొమ్మిదవ తరగతి)వ్యాసరచన పోటీలలో కే . మహేష్ ద్వితీయ బహుమతిలు పట్టణ గౌరవ ఎస్సై చౌడయ్య గారు గౌరవ మండల విద్యాశాఖ అధికారి పి. ఆంజనేయులు గారు జి హెచ్ యస్ హెడ్మాస్టర్ ఖాసీం గారు ఈనాడు సభ్యుల చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం జరిగింది.వారికి పాఠశాల డైరెక్టర్ మేకల రామకృష్ణ రెడ్డి గారు, కరస్పాండెంట్ పద్మజ ఓబులరెడ్డి గారు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెమ్ము సాయి చంద్రహాస రెడ్డి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు అభినందించడం జరిగింది.

# జి రాంజీ జి బిల్లును తక్షణమే రద్దు చేయాలి..!







### మహాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి సిపిఎం పార్టీ డిమాండ్

**ఏలూరు జిల్లా మీ వార్త ఇంచార్జ్ జనవరి 5** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి పార్టీ మండల కమిటీ సభ్యులు జోడి సూర్యచంద్రం అధ్యక్షత వహించగా జి సూర్య కిరణ్ టౌన్ కమిటీ కన్వీనర్ పి ఎస్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిరాంజీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దేశవ్యాప్తంగా అమలులో ఉన్న లిమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను యథావిధిగా, పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జంగారెడ్డిగూడెం తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జూవీ నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కీలకమైన పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గి, ప్రజలకు కనీస ఆదాయం లభిస్తున్నదని పేర్కొన్నారు.

**ముఖ్య డిమాండ్లు (బుల్లెట్ పాయింట్లలో):**
జిరాంజీ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి ప్రతి కుటుంబానికి కనీసం సంవత్సరానికి 150 రోజుల ఉపాధి హక్కుగా కల్పించాలి పెండింగ్‌లో ఉన్న కూలీల బిల్లులను వెంటనే చెల్లించాలి ఉపాధి పనులకు అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయాలి గ్రామీణ ఉపాధి పనుల్లో ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిలిపివేయాలి **ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే అన్ని నిర్ణయాలను ఉపసంహరించాలి నాయకుల వ్యాఖ్యలు:**
"మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదల జీవనాధారం. ఈ చట్టాన్ని నీరుగార్చే ఏ ప్రయత్నాన్నైనా సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది" అని స్పష్టం చేశారు. "గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాల్సిందే తప్ప, కొత్త చట్టాల పేరుతో హక్కులను కొట్టివేయరాదు" అని డిమాండ్ చేశారు.

**పాల్గొన్నవారు:**
ఈ కార్యక్రమంలో సి పిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, పట్టణ నాయకులు, వంగ గోపి, మండల నాయకులు పిల్లి పోతురాజు, వై కృష్ణ, సత్యనారాయణ, నారాయణ, ఎం బాలయ్య, పిండం బజారు తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని,ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ఏ చర్యకైనా ప్రజలను సంఘటితం చేసి నిరసనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.
ఇట్లు
సిపిఎం పార్టీ మండల కమిటీ జి సూర్య కిరణ్

# వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సర్వేపల్లి శాసనసభ్యులు

### సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

### ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నాము





**నెల్లూరు, వెంకటాచలం,ఫిబ్రవరి 5 (మీవార్త ప్రతినిధి ):** సర్వేపల్లి నియోజకవర్గం లోని వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రం జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందడం ఆనందదాయకం అని శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఆ గుర్తింపు పొందితే...వాటిలో వెంకటాచలం ఒకటి. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని వసతులతో నిర్మించామని, కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎస్ఆర్ నిధులతో అవసరమైన వసతులు కల్పిస్తున్నామని అన్నారు. సుమారు రూ.70 లక్షలతో కంప్యూటర్లు, జనరేటర్లు, ఏసీలు, ఆర్వో వాటర్ ప్లాంటు తదితర సౌకర్యాలు అందించాము.వైద్యాధికారి డాక్టర్ పరశురామ్ తో పాటు ఇతర వైద్యాధికారులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనితా తదితరులు అంకితభావంతో పనిచేసి మంచిపేరు తెచ్చారు. పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు సీఎస్ఆర్ నిధులతో అవసరమైన సౌకర్యాలు కల్పించామని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మనకు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ప్రభుత్వం ఐదు బెడ్లతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తే, కంపెనీ సీఎస్ఆర్ నిధులతో మరో మూడు బెడ్లు ఏర్పాటు చేశాము.ఏడు మండలాల ప్రజలకు పొదలకూరు డయాలసిస్ సెంటర్ ఎంతో ఉపయోగకరంగా మారిందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన పరికరాలను కూడా అందించబోతున్నామని అన్నారు.సెయిల్ కంపెనీ సహకారంతో ముత్తుకూరు మండలం బ్రహ్మదేవంలో రూ.20 కోట్లతో ఆస్పత్రి, నర్సింగ్ స్కూలు నిర్మాణానికి ఇటీవలే భూమిపూజ చేశాము.20 బెడ్లతో ప్రారంభించే ఈ ఆస్పత్రిని 50 బెడ్ల స్థాయికి తీసుకెళ్లాలని, లక్ష్యంగా పెట్టుకున్నాం పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.


# లయన్స్ సభ్యులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి




**కాకినాడ ఫిబ్రవరి 5: న్యూస్ ( మీ వార్త ప్రతినిధి)**కాకినాడ లయన్స్ క్లబ్ సభ్యులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయా క్లబ్బులలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని లయన్స్ జిల్లా గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు అన్నారు. ప్రతి ఏడాది ఫిబ్రవరిలో గవర్నర్ల సన్మానించే కార్యక్రమాన్ని వారు గురువారం కాకినాడలోని లయన్స్ క్లబ్ హాలులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న 19 క్లబ్బుల సభ్యులను ఉద్దేశించి కోటేశ్వరరావు మాట్లాడారు. లయన్స్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దానిని ప్రతి ఒక్కరు విధిగా అమలు చేసి క్లబ్ ప్రతిష్టను పెంచాలని సూచించారు. కాకినాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీమకుర్తి పాపారావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ బాదం బాలకృష్ణ కుసుమ, ఇవివి ఈశ్వర్ కుమార్ మంగాదేవి దంపతులను, ముంజులూరి ఈశ్వరరావు తదితరులను సన్మానించారు.ఈకార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాస్, పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, లయన్స్ క్లబ్ కార్యదర్శి కొమ్మిశెట్టి కుమార్, ప్రాజెక్ట్ చైర్మన్లు డి రామసుబ్రహ్మణ్యం, ఎంవిఆర్ మోహన్ కుమార్, జడ్జీలు గంటి భాస్కరరావు, ఎమ్మెస్సార్వి సత్యనారాయణ, 19 క్లబ్బుల అధ్యక్షులు, తదితర లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థికి సర్టిఫికెట్లు వెంటనే తిరిగి ఇచ్చి నష్టపరిహారం చెల్లించాలని నారాయణ

### కాలేజీని ఆదేశించిన కృష్ణా జిల్లా పర్మనెంట్ లోకాదాలత్.....




**(మచిలీపట్నం, మీ వార్త ఫిబ్రవరి 5 )**గుడివాడకు చెందిన ఇంటర్ విద్యార్థికి టి.సి,స్టడీ సర్టిఫికేట్ ఇతర ధ్రువపత్రాలను వెంటనే ఇవ్వాలని మానసిక ఒత్తిడి కలిగించినందుకు 5000 రూపాయలు కోర్టు ఖర్చులు కింద 2000 చెల్లించాలని నిడమర్రు నారాయణ కాలేజీ ప్రిన్సిపాల్ ను డీన్ ని ఆదేశిస్తూ కృష్ణాజిల్లా పర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ ఓ. వెంకట నాగేశ్వరరావు, సభ్యులు ఎస్. నరసింహారావు గురువారం తీర్పు చెప్పారు గుడివాడకు చెందిన వి.శ్రీనివాసరావు తన కుమారుడిని నిడమర్రు నారాయణ కాలేజీలో 2023 -24 విద్యా సంవత్సరానికి ఇంటర్ లో చేర్పించారు. కాలేజీ వారు ఫీజు 2, 10,500 చెప్పి ఐదు శాతం డిస్కౌంట్ ఇస్తానని చెబితే విద్యార్థి తండ్రి 1,92,500 ఫీజు కింద చెల్లించాడు.విద్యా సంవత్సరం పూర్తయిన తర్వాత టిసి, స్టడీ సర్టిఫికేట్ ఇతర పత్రాలు తిరిగి ఇవ్వమని కోరితే తగ్గించిన ఫీజులు కూడా చెల్లించాలని కాలేజీ డిమాండ్ చేసింది. జరిగిన అన్యాయాన్ని పేర్కొంటూ ఫిర్యాది వి శ్రీనివాసరావు పర్మనెంట్ లోకాదాలతో నారాయణ కాలేజీ పై పిటిషన్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన పిదప విద్యార్థి వాదనతో ఏకీభవిస్తూ నారాయణ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు డిన్ వెంటనే విద్యార్థికి టీ.సి స్టడీ సర్టిఫికేట్ ఇతర పత్రాలను అందజేసి మానసిక ఒత్తిడి కలుగజేసినందుకు 5,000 కోర్టు ఖర్చుల కింద 2,000 రూపాయలు చెల్లించాలని తీర్పు చెప్పారు. అధిక ఫీజుల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న విద్యాసంస్థలకు ఈ తీర్పు చెంపపెట్టు వంటిదని ఫిర్యాది పేర్కొన్నారు

# బకాయిలు చెల్లించండి

### ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు ఉద్యోగులు వినతి



**చింతలపూడి, పిబ్రవరి 5** చాలా కాలంగా ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ లకు బకాయి పడిన 35 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ వినతి పత్రం అందజేశారు. రానున్న రోజుల్లో ఉద్యోగులకు చెల్లించ వలసిన బకాయిలు ఉన్నందున ఇవన్నీ ప్రభుత్వానికి భారం కాకుండా " బకాయిలకు భూమి " అనే ప్రతిపాదనను ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ తెలిపారు. వీటితోపాటు ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల ఇతర సమస్యలు కూడా వినతి పత్రం లో పొందు పరిచినట్లు తెలిపారు. ఇప్పుడు జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలపై చర్చించి పరిష్కరించాలని వినతి పత్రం లో కోరారు. ఈ విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు అందరికీ వినతి పత్రాలు అంద జేసినట్లు రామకృష్ణ తెలిపారు. తాము అందజేసిన వినతి పత్రం పై ఎమ్మెల్యే రోషన్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని చెప్పినట్లు రామకృష్ణ తెలిపారు. తమ వినతి పత్రం స్వీకరించి , తమ సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఆధ్యాత్మికకు ప్రాధాన్యమిచ్చి హృదయంలోని చింతలన్నీ వదులుకోవాలని, భగవంతుని సన్నిధిలో గడిపితే మనసుకు ప్రశాంతత

### ఇస్లామిక్ మతస్థులు తెలిపారు...



**రాజేంద్రనగర్, (మీ వార్త ప్రతినిధి)** డిసెంబర్ 05,15 రోజులపాటు మక్కా మదీనాలో ఉపవాస దీక్షలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకోవడానికి ఫిబ్రవరి 22వ తేదీన సౌదీ ఎయిర్లైన్స్ నుండి ఆల్ మిజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఉమ్రా యాత్ర చేసుకోవడానికి 50 మంది బయలుదేరి వెళ్లిన ప్రయాణికులు ఈరోజు తిరిగి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు.శంషాబాద్ ఎయిర్పోర్ట్లో ప్రయాణికుల కుటుంబ సభ్యులు ప్రయాణికులకు ఘన స్వాగతం పలికారు. అల్ మిజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఫయాజ్ అలీ మాట్లాడుతూ సంవత్సరానికి ఒక్కసారైనా మక్కా మదీనా లాంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని సూచించారు.మక్కా మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తే దైవచింతన తో పాటు మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ నెల ఫిబ్రవరి 12, రంజాన్ తర్వాత మార్చి 25 మరికొన్ని బృందాలు ఉమ్రా యాత్ర చేసుకోవడానికి బయలుదేరుతున్నట్లు తెలిపారు.అల్ మిజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో హజ్ యాత్ర కోట పూర్తిగా నిండిపోయిందని తెలిపారు.

# సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో గ్రహణం మొర్రి విద్యార్థికి ఉచిత ఆపరేషన్.

**ఏపీసీ పి.శ్యాంసుందర్.**



**తాడేపల్లిగూడెం /కాళ్ల ఫిబ్రవరి 5 (మీ వార్త ప్రతినిధి)** పశ్చిమ గోదావరి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కాళ్ల మండలం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఏలూరు పాడు లో సమగ్ర శిక్ష భవిత కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్న జవ్వాది గౌతమ్ కుమార్ పుట్టుకతో గ్రహణం మొర్రితో బాధపడుతున్నారు. ఈ విషయం గ్రహించిన ప్రత్యేక ఉపాధ్యాయుడు ప్రత్యేక అవసరాల విద్యార్థి దుర్గాప్రసాద్ పై ప్రత్యేక శ్రద్ధను చూపించారు. విద్యార్థికి అవసరమైన చికిత్స నిమిత్తం బసవతారక స్మైల్ హాస్పటల్ హైదరాబాద్ తీసుకు వెళ్లి ఆపరేషన్ చేయించడం జరిగింది. తమ కుమారునికి వైద్యం అందించడం పట్ల తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తూ సమగ్ర శిక్ష వారికి,ప్రత్యేక ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పి.శ్యాంసుందర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా భవిత కేంద్రాలలో ప్రత్యేక విద్య తోపాటు, వివిధ సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన వైద్య సదుపాయాన్ని అందించడం, తీవ్రతను బట్టి వారికి ఉచిత ఆపరేషన్లు చేయించి కావలసిన ఉపకరణాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమగ్ర శిక్ష ద్వారా ఈ అవకాశాలను దివ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీసీ శ్యాంసుందర్ తెలిపారు.ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్ ను ఆయన అభినందించారు.సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆపరేషన్ అనంతరం స్పీచ్ థెరపీద్వారా మాటలు నేర్పిస్తామని, తద్వారా విద్యార్థి స్పష్టంగా మాట్లాడటం జరుగుతుందని,సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలకు సేవలు అందించడానికి ముందంజలో ఉన్నామని దివ్యాంగుల పిల్లలకు విద్యను అందిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను అభినందించారు.

# బీసీల స్వాతంత్ర్య పోరాటానికి నాంది “బీసీ సింహగర్జన“

- బీసీలను వంచిస్తున్న టీడీపీ, వైసీపీ
- బిసిల డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే
- ఈనెల 22న బిసి సింహ గర్జన
- సింహగర్జన రోజున శ్రీకృష్ణుడు-జాంబవతుల కళ్యాణ మహోత్సవం
- బిసి కుల దేవతలకు పూజలు, మహనీయులకు నివాళులు
- నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో కార్యక్రమం
- మంగళగిరిలో బిసి సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ... కమిటీల ప్రమాణ స్వీకారంలో బిసివై అధినేత బోడె రామచంద్రయాదవ్




**మంగళగిరి మీ వార్తన్యూస్ ఫిబ్రవరి 4,)**రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలను దశాబ్దాలుగా మోసం చేస్తూ, వారి ఐక్యతను దెబ్బతీస్తున్న టీడీపీ, వైసీపీ పార్టీల రెండు నాల్కల ధోరణికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని భారతచైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఉద్ఘాటించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో, ఫిబ్రవరి 22న జరగనున్న చారిత్రాత్మక “బీసీ సింహగర్జన“ మహాసభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీల ఆత్మగౌరవం, అధికారం కోసం జరిగే ఈ స్వాతంత్ర్య పోరాటంలో ప్రతి బీసీ బిడ్డ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

**బిసిలను వంచిస్తున్న టిడిపి, వైసిపి**

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీలపై ప్రేమ ఒలకబోయడం, అధికారంలోకి వచ్చాక వారిని అణచివేయడం ప్రధాన పార్టీలకు అలవాటుగా మారిందని రామచంద్రయాదవ్ విమర్శించారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత బీసీలను పూర్తిస్థాయిలో వంచించే కార్యక్రమం జరిగిందే తప్ప, వారికి మేలు చేసింది శూన్యమన్నారు. తమ పార్టీ, బీసీ సంఘాలతో కలిసి డిసెంబర్ 11న బీసీల ప్రధాన సమస్యలపై చర్చించి, ప్రభుత్వానికి డిమాండ్లు సమర్పించినా, వాటిని పరిష్కరించాల్సింది పోయి, బీసీ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు, కుట్రపూరితంగా చీలికలు తెచ్చేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

**“బీసీ సింహగర్జన“ - ఐదు ప్రధాన డిమాండ్లు**

విజయవాడ-గుంటూరు హైవేలో, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, “పూలే-అంబేద్కర్ ప్రాంగణం“గా నామకరణం చేసిన వేదికపై లక్షలాది మందితో జరగనున్న “బీసీ సింహగర్జన“ ద్వారా ఐదు ప్రధాన డిమాండ్లతో ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు

**1. బీసీ రక్షణ చట్టం:** బీసీలపై జరుగుతున్న దాడులు, హత్యలపై కనీస స్పందన లేని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, తక్షణమే “బీసీ రక్షణ చట్టం“ అమలు చేయాలనేది మొదటి డిమాండ్ అని రామచంద్రయాదవ్ తెలిపారు

**2. రాజధానిలో బీసీల వాటా:** అమరావతిలో సేకరించిన 33 వేల ఎకరాల భూమిని చంద్రబాబు తన బినామీలకు కట్టబెట్టాలని చూస్తున్నారని, 50% ఉన్న బీసీలకు అందులో వాటా ఎంత అని ప్రశ్నించారు. బీసీ పారిశ్రామికవేత్తలకు, కుల సంఘ భవనాలకు కనీసం వెయ్యి ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. తన బినామీలకు ఎంత రేటుకు కేటాయిస్తున్నారో బిసిలకు కూడా అదే ధరకు కేటాయించాలనేది రెండో డిమాండ్ అని రామచంద్రయాదవ్ తెలిపారు.

**3. బీసీ కార్పొరేషన్లకు నిధులు:** నిర్వీర్యం చేయబడిన బీసీ కులాల కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేసి, చేతివృత్తుల వారికి అండగా నిలవాలనేది తమ మూడో డిమాండ్ అని రామచంద్రయాదవ్ తెలిపారు.

**4.సమగ్ర కులగణన:** రాష్ట్రంలో వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా కులగణన చేయాలనేది తమ నాలుగవ డిమాండ్ అని తెలిపారు.

**5. 44% రిజర్వేషన్లు:** కులగణన ఆధారంగా విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు అమలు చేసి తీరాలని... ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదనేది తమ అయిదో డిమాండ్ అని ఆయన స్పష్టం చేశారు. చరిత్రలో నిలిచిపోయేలా శ్రీకృష్ణుడు-జాంబవతుల కళ్యాణమహోత్సవం... సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. బిసి కులదేవతలకు పూజలు, బిసి మహనీయులకు నివాళులు మహాసభ కేవలం రాజకీయ ప్రసంగాలకే పరిమితం కాదని, బీసీల సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నామని రామచంద్రయాదవ్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన శ్రీకృష్ణుడు-జాంబవతిల కల్యాణ మహోత్సవాన్ని యాదవ, మాదిగ దంపతులతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అనంతరం, బీసీల ఆరాధ్య దైవాలైన రేణుక ఎల్లమ్మ, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, కాటమరాజు, వాల్మీకి మహర్షి, భగీరథ మహర్షి, జాషువా రుషి, భావనా రుషి, ధన్వంతరి, పోచమ్మ, వీరభద్ర స్వామి, శాలివాహన చక్రవర్తి, కాలవేలుడు, దేవన మహర్షి, నాగార్జునాచార్యులు, కనక మహర్షి, కౌండిన్య మహర్షి, త్యాగరాజు వంటి దేవతలకు, మహనీయులకు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆ తర్వాత, పొట్టి శ్రీరాములు, శ్రీకృష్ణదేవరాయలు, ఛత్రపతి శివాజీ, వడ్డె ఓబన్న, సుభాష్ చంద్రబోస్, దామోదరం సంజీవయ్య, తాండ్ర పాపారాయుడు, పూలే దంపతులు, చాకలి ఐలమ్మ, మాడపాటి హనుమంతరావు, బాబూ జగ్జీవన్ రామ్, భగత్ సింగ్, అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, మల్లాడి సత్యలింగ నాయకర్, గౌతు లచ్చన్న వంటి చారిత్రక పురుషులకు నివాళులు అర్పించడం జరుగుతుందని రామచంద్రయాదవ్ తెలిపారు.

**ప్రమాణ స్వీకార కార్యక్రమం**

పోస్టర్ ఆవిష్కరణ అనంతరం, పార్టీలో నూతనంగా నియమితులైన వివిధ కమిటీల సభ్యులచే బోడె రామచంద్రయాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, బీసీల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా పనిచేయాలని ఆయన నూతన నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# దారకొండ బాలుర ఆశ్రమ పాఠశాలలో అరాచకం

**భోజనం బాగోలేదన్నారనే కోపంతో విద్యార్థులపై హెచ్ఎం దాడి**

**దెబ్బలకు ఫిట్స్ వచ్చి కుప్పకూలిన విద్యార్థి ఇద్దరు గిరిజన బాలురు ఆసుపత్రిపాలు**







**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 5 మీవార్త ప్రతినిధి :**అల్లూరి సీతారామరాజు జిల్లాలో మరో కలవరపెట్టే ఘటన వెలుగులోకి వచ్చింది. చదువు నేర్పి భవిష్యత్తు నిర్మించాల్సిన గురువే కోపంతో గిరిజన విద్యార్థులపై దాడి చేయడంతో ఇద్దరు బాలురు ఆసుపత్రి పాలైన సంఘటన గూడెంకొత్తవీధి మండలం దారకొండ ఆశ్రమ పాఠశాలలో గురువారం చోటుచేసుకుంది. మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించి మెరుగైన చదువు, భోజనం, వసతి లభిస్తుందని తమ పిల్లలు ఉత్తములవుతారని ఆశ పడుతుంటే విద్యార్థుల సంక్షేమం చూసుకోవాల్సిన ఉపాధ్యాయులే వారిపై కఠినంగా ప్రవర్తిస్తూ ఆసుపత్రిపాలు చేస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.భోజనం గురించి అడిగితేనే ఆగ్రహం గురువారం మధ్యాహ్నం పాఠశాలలో భోజనం వండుతున్న సమయంలో 8, 9వ తరగతి విద్యార్థులు “సార్ మా స్కూల్లో వండుతున్న భోజనం బాగోలేదు. మెనూ సక్రమంగా అమలు అయ్యేలా చెప్పండి” అని ప్రధానోపాధ్యాయులను వినయంగా కోరారు.అయితే “నన్నే ఎదిరిస్తారా?” అంటూ ఆగ్రహం చెందిన హెచ్ఎం, గట్టిగా మాట్లాడిన ఇద్దరు విద్యార్థులను అందరి ముందూ తీవ్రంగా కొట్టినట్లు సమాచారం. 20 నిమిషాల పాటు దాడి ఫిట్స్‌తో కుప్పకూలిన బాలుడు 9వ తరగతి చదువుతున్న హియల్ ప్రభుదాస్ పై హెచ్ఎం దాడి చేయడంతో అతడు దెబ్బలకు తట్టుకోలేక ఫిట్స్ వచ్చి స్కూల్ ప్రాంగణంలోనే కుప్పకూలాడు. మరో విద్యార్థి గొల్లోరి విజయ్ కుమార్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. అతనికి ఆందోళనతో ఊపిరి అందకపోవడంతో వైద్యులు అత్యవసరంగా ఆక్సిజన్ అందించారు. చింతపల్లి నుంచి నర్సీపట్నం తరలింపు గాయపడిన విద్యార్థులను ముందుగా స్థానిక ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో తల్లిదండ్రుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం తరలించారు. ఆసుపత్రి వద్ద తల్లిదండ్రుల ఆందోళన ఘటన విషయం తెలుసుకున్న పాఠశాల ఎల్ఎంసీ చైర్మన్ మణి, తల్లిదండ్రులు ఆసుపత్రికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. “మాపై స్కూల్ యాజమాన్యం అగౌరవంగా మాట్లాడింది. ఏమైనా ఉంటే స్కూల్లో మాట్లాడుకుందా మని చెప్పడం దారుణం” అని ఆమె ఆరోపించారు. వీడియోలు వైరల్ అధికారుల దృష్టికి ఘటన ఈ ఘటనకు సంబంధించిన కొన్ని వీడియోలు వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ కావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు వాటిని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓకు పంపినట్లు తెలిసింది. విచారణకు ఆదేశాలు



మండల ఎంఈఓ గోవింద్ పడాల్ స్పందిస్తూ ఘటనపై విచారణ చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. గిరిజన విద్యార్థుల భద్రత ఎక్కడ? చదువు కోసం పాఠశాలకు వెళ్లిన పిల్లలు ఆసుపత్రిపాలు కావడం తల్లిదండ్రుల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## క్యాట్ ఒలంపియాడ్ లెవల్ 2 లో సత్తా చాటిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు

**పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావణి**



**రాజేంద్రనగర్,( మీ వార్త ప్రతినిధి) డిసెంబర్ 05,** క్యాట్ ఒలంపియాడ్ లెవల్ 2 లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావణి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం క్యాట్ ఒలంపియాడ్ లెవెల్ 2 లో సత్తా చాటిన విద్యార్థులకు ఇందులో ఐదుగురు విద్యార్థులు నగదు బహుమతి అందుకున్నారని తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 జరిగిన క్యాట్ ఒలంపియాల్లో మా పాఠశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ క నపరిచారని తెలిపారు. ఇందులో యశస్విని (ప్యాట్) మాన్వి చాట్, చిద్విలా సాయి (ప్యాట్) మనస్వి రెడ్డి (చాట్) శ్రావణి (మ్యాట్) నగదు బహుమతి తో పాటు మెడల్స్ సర్టిఫికెట్ గెలుచుకున్నారని ఇలా పాఠశాల నుంచి 14 మంది మంచి ఫలితాలతో ముందున్నారని అన్నారు. ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడమే సంస్థ ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, డీన్ సువర్చల్, సి బ్యాచ్ ఇంచార్జ్ బాలరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిర్ల.



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, ఫిబ్రవరి, 5 ఆలమూరు:**ఆలమూరులో గురువారం ఎస్సీ పేటలో జరిగిన దాసరి వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులైన అజయ్ వెడ్స్ గౌతమి లను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సిపి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి చిలక గోరింకల్లా నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో చల్లాగా ఉండాలని వారిని దీవించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,కో ఆప్షన్ ఎంపిటీసి సభ్యుడు షరీఫ్,ఎలుగుబంటి బూరయ్య,చల్లా సుధీర్ కుమార్,శ్రీపతి వీర్రాజు, వాసంశెట్టి సాయిబాబు, ఎరుకొండ గణేష్,వెత్సా శ్రీనివాసు,చల్లా సత్తిబాబు చల్లా సతీష్,అత్తులూరి సుబ్బారావు,లంకె వెంకటరెడ్డి,డిపి మూర్తి,సాయి నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్,నేతల అశోక్,రేలంగి పెద్ద, రేలంగి నాగు, రేలంగి స్వామి,రేలంగి వీరబాబు,సామంతుల నాని, కోలా నాని,తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తరుణ్ శంకర్ మరియు డాక్టర్ రూపశ్రీ గ్రామాలలో హెల్త్ అవగాహన గురించి





**(గూడూరు మీ వార్త ఫిబ్రవరి 5)**ఈరోజు మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తరుణ్ శంకర్ గారు మరియు డాక్టర్ రూపశ్రీ గారు ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీ సంగా మధుసూదన రావు రావు , ఎంపీడీఓ శ్రీమతి పి. శైలజ కుమారి మల్లవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు విచ్చేసినారు. దీనిలో భాగంగా,ఎంపీపీ గారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్య సేవలు సరిగా అందించాలని హెల్త్ స్టాఫ్ అందరూ ఐక్యత, అంకిత భావంతో పనిచేయాలని, హాస్పిటల్ డెలివరీస్ పెంచాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య సేవలు ప్రజలందరికీ అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు డెలివరీసు సంఖ్య పెంచాలని తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఎంపీడీవో గారు మాట్లాడుతూ ఆరోగ్య సేవలు విషయంలో అలసత్వం వహించరాదని, మీకు ఇచ్చిన టార్గెట్స్ వైద్య పరంగా పూర్తి బాధ్యత వహించాలని, మన మండలం పరిధిలో గల అన్ని గ్రామాలకు హెల్త్ స్టాఫ్ అందరూ ఆరోగ్య సేవలు అందించాలని మండలానికి , మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు మంచి పేరు తీసుకురావాలని, గవర్నమెంట్ హాస్పిటల్ ఆరోగ్య సేవలు ప్రజలందరికీ అందేటట్లు హెల్త్ ఎడ్యుకేషన్ చేయాలని, ప్రజలందరూ గవర్నమెంట్ హాస్పిటల్ కి ఆరోగ్య సేవలు ఉపయోగించుకోవాలని స్టాఫ్ అందరికీ చెప్పడం జరిగినది. ఈ స్టాఫ్ మీటింగ్ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ తాతబ్బాయి,మరియు వీరయ్య హెచ్ ఎస్ బాబురావు హెచ్ వీలు సరళ , అనురాధ , హెల్త్ అసిస్టెంట్లు, సి హెచ్ ఓ లు , ఏ ఎన్ ఎం లు, ఆశాలు, స్టాఫ్ నర్స్ లు, ఎల్ టి . అందరూ పాల్గొనడం జరిగినది

## పెడన మున్సిపల్ జనరల్ ఫండ్ తో పట్టణంలో గల స్థానిక 7వ వార్డు లో రోడ్డు పనులు



**(పెడన మీ వార్త ఫిబ్రవరి 5)** ఈరోజు ది 05-02-2026 తేదీన పెడన మున్సిపల్ చైర్ పర్సన్ గౌరవ శ్రీమతి కటకం నాగ కుమారి గారి ఆదేశాల మేరకు పెడన మున్సిపల్ జనరల్ ఫండ్ తో పట్టణంలో గల స్థానిక 7వ వార్డు లోని శ్యామల హై స్కూల్ నుంచి భట్ట స్వాతి గారి ఇంటి వద్ద వరకు అంచనా విలువ సుమారు లక్షలు 1.90 వేల రూపాయలతో కొత్తగా ఏర్పాటు చేయుచున్న సిమెంట్ రోడ్ పనులను పర్యవేక్షించిన సీనియర్ కౌన్సిలర్ శ్రీ కటకం ప్రసాద్ గారు,ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీ కాగిత సీతారామాంజనేయులు గారు, వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులుపాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి.

ప్రభత్వ విప్ బొలిశెట్టి,శాప్ చైర్మన్ రవినాయుడు.



**తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 05 (మీ వార్త ప్రతినిధి)**రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాత్రి తాడేపల్లిగూడెంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండోర్ స్టేడియం ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు తో కలిసి పరిశీలించారు. ఇండోర్ స్టేడియంలోని షటిల్, బ్యాడ్మింటన్ వంటి కోర్టులను అక్కడున్న మౌలిక వసతులను పరిశీలించారు. తాడేపల్లిగూడెం ప్రాంతంలో క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్టు ఎమ్మెల్యే బొలిశెట్టి తెలిపారు.దీనిలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో వివిధ క్రీడలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు.ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి క్రీడలకు అందుబాటులోకి తెస్తున్నట్టు వివరించారు.శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నగరాలు పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడలు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఆ మేరకు మౌలిక వసతులు కనిపిస్తున్నట్టు చెప్పారు.ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంద న్నారు. స్థానిక ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు వసతులు గురించి బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో పసల కొండ, వాడపల్లి సుబ్బరాజు, మద్దిపాటి ధర్మేంద్ర, పసుమర్తి రామ్ లక్ష్మణ్, బేతిన గిరిధర్, మద్దిపాటి రవితేజ,ఎరుబండి సతీష్ నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు.



**ఎటపాక,ఫిబ్రవరి 05, మీ వార్త ప్రతినిధి:**మండల పరిధిలో సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బాబురావు ఆధ్వర్యంలో గురువారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. పది విద్యార్థుల అనుభవాలను, పాఠశాలలో జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు సూచనలిచ్చారు .అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదిరోజులకే బీటలు వారిన గురివిందగుంట

--కవిపురం బీటీ రోడ్డు



**(పెడన మీ వార్త ఫిబ్రవరి 5:)** పెడన మండలం గురివిందగుంట నుండి కవిపురం నకుఏర్పాటు చేసిన బీటీ రోడ్డు అప్పుడే ఛిద్రం అయింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు సుమారు 80 లక్షల రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ రెండు గ్రామాల మధ్య రెండవ మలుపు వద్ద పరిస్థితి అధ్వానంగా ఉంది. నాణ్యత ప్రమాణలకు తిలోదకాలిచ్చి అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కు అవడం వల్లే రోడ్డుకు ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పట్టుమని పది రోజులు కూడా కాలేదు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు వచ్చి పరిశీలించనూ లేదు.ఈలోపుగానే ఇలా తయారయింది ఈరోడ్డు పరిస్థితి. ఈసంవత్సరం జనవరి 28 న ఈ రోడ్డు వేశారు.బీటీ రోడ్డు బీటలు వారి పగుళ్ళు ఇచ్చినది. దీనికి బాద్యులు పంచాయతీ రాజ్ అధికారులా లేక రోడ్డు పోసిన గుత్తేదారుని నిర్లక్ష్య మా....? తేలాల్సి వుంది రోడ్డు విషయమై గ్రామస్తులు జిల్లా కలెక్టర్ను కలసి ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ తిక్కిశెట్టి ప్రసాద్ అన్నారు. అభివృద్ధి పనులను పరిశీలించడం కోసం వెళ్లిన ప్రతిచోట నాణ్యత ప్రమాణాలు పాటించాలని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అధికారులకు చెప్తున్నప్పటికీ పరిస్థితి ఇలా తయారవడం ఆందోళన కలిగిస్తుంది. పంచాయతీరాజ్ పెడదాం మండల ఏఈ ని ఈ సమస్య గురించి వివరణ అడిగేందుకు వార్తా ప్రభ ప్రతినిధి ప్రయత్నించగా ఆయన నుంచి ఎలాంటి స్పందన లేదు. మహానుభావుడికి ఫోన్ లో వివరణ ఇచ్చేందుకు కూడా తీరిక లేదు. నాణ్యత ప్రమాణాలు లోపించిన విషయమై ఎంపీడీవోని వివరణ కోరగా ఆమె స్పందించారు. ఇంకా ఈ రోడ్డుకు సంబంధించి బిల్లు చేయలేదని క్వాలిటీ కంట్రోల్ అధికారులు చూడలేదని అన్నారు. నేను అడిగిన వివరణ కి ఆమె ఇచ్చిన సమాధానానికి ఎక్కడా పొంతన లేదు.

# ప్రపంచ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భారతదేశము నుండి కృష్ణాజిల్లా పెడన





### వరద భీమేశ్వరరావు కు 9స్వర్ణ పతాకాల పంట

**(ఆంధ్రప్రదేశ్ మీ వార్త ఫిబ్రవరి 5)**పతాకాల వీరుడికి ఘనస్వాగతం ఇటీవల నేపాల్ లో జరిగిన ప్రపంచ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భారతదేశము నుండి కృష్ణాజిల్లా పెడన పట్టణానికి చెందిన వరద భీమేశ్వరరావు కు పెడన పట్టణంలో అభిమానులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. లిఫ్టింగ్ పోటీలలో 9 స్వర్ణ పతాకాలు సాధించి తిరిగి వచ్చిన ఆయనకు పట్టణ ప్రజలు స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద నుంచి గృహం వరకు ర్యాలీతో ఘన పలికారు. ఈ మేరకు ప్రజలు భారీగా అక్కడకు చేరుకొని ఆయనకు స్వాగతం పలికి భారీ బాణా సంచాలు కాలుస్తూ, తీన్మార్ డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా చేరుకున్నారు..ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ ప్రపంచ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భారతదేశానికి 9 స్వర్ణ పథకాలను సాధించడం దేశానికే ఎంతో గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. భారతదేశ గౌరవాన్ని కీర్తి ప్రతిష్టలను కాపాడేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

# మహాశివరాత్రి బందోబస్తు ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఏ ఎస్పీ సుస్మిత రామనాథన్..!








### ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు ఏఎస్పీ సుస్మితా రామనాథన్. సీఏ వెంకట సుభాష్ ఎస్సై వీరప్రసాద్.

**ఏలూరు జిల్లా మీ వార్త ఇంచార్జ్ జనవరి 5**దజంగారెడ్డి గూడెం మండలం శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వరస్వామి దేవస్థానం తాడువాయి శివాలయంలో మహాశివరాత్రి బందోబస్తు ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన జంగారెడ్డి గూడెం ఏఎస్పీ సుస్మిత ఆర్ ఐపీఎస్ వారు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాలపై జంగారెడ్డి గూడెం మండలం తాడు వాయి గ్రామంలో వెలసిన భద్ర కాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల ను జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత ఆర్ ఐపీఎస్ ఈరోజు అనగా 05.02.2026 క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచు కుని, భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటుపై ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఏఎస్పీ సుస్మిత రామ్ నాదన్ జారీ చేసిన ముఖ్య సూచనలు దర్శన ఏర్పాట్లు భక్తులు తోపులాట లేకుండా, క్రమ శిక్షణ తో దర్శనం చేసుకునేలా పటిష్టమైన క్యూ లైన్ల ను ఏర్పాటు చేయాలి అని ఎండ నుండి రక్షణ భక్తులు ఎండ తాకిడికి గురి కాకుండా ఉండేందుకు ఆలయ ప్రాంగణంలో తగినన్ని చలవ పందిళ్లు ఏర్పాటు చేయాలి జల్లేరు వాగు వద్ద ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి దేవస్థానం తాడు వాయి ఆలయమునకు అనుకుని ఉన్న జల్లేరు వాగు లోకి భక్తులు ఎవరూ దిగ కుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలి. అక్కడ హెచ్చరిక బోర్డు లు మరియు సిబ్బందిని నియమించాలి.నిఘా మరియు నిరంతర పర్యవేక్షణ ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలి అని భద్రకాళి సమేత వీరేశ్వరస్వామి దేవస్థానం వద్ద భక్తులకు ఎప్పటి కప్పుడు మైకుల ద్వారా సూచనలు, సలహాలు అందించాలి.ట్రాఫిక్ నియంత్రణ తాడువాయి గ్రామం నుండి ఆలయం వరకు మార్గం ఇరుకుగా ఉన్నందున, ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా రాకపోకలకు ప్రత్యేక మార్గాలను వన్ వే కేటాయించాలి వాహనాల పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి ప్రజలకు తెలియజేయాలి. భద్ర కాళీ సమేత వీరేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ, భక్తుల సేవే పరమావధిగా పనిచేయాలని ఏఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పి సుస్మితా రామనాథన్ తో పాటు జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ ఎం వెంకట సుభాష్ ఎస్సై వీరప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..!

# కాంగ్రెస్ పార్టీ సేవల చరిత్రను చెరిపివేయాలని, ఉపాధి హామీని నిర్వీర్యం చేయాలని మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పికొడతారు

శౌంఠి నాగరాజు

పెడన నియోజకవర్గం ఇంచార్జ్ , స్టేట్ ఓబీసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ








**(ఆంధ్రప్రదేశ్ మీ వార్త ఫిబ్రవరి 5)** "గ్రామీణ పేదల హక్కులపై మోడీ ప్రభుత్వం దాడి చేస్తోంది" "ఉన్న పథకానికే పని ఇవ్వలేని మోడీ, 120 రోజులు ఎలా ఇస్తారు?""ఉపాధి హామీని నిర్వీర్యం చేయడమే మోడీ ప్రభుత్వ లక్ష్యం శౌంఠి నాగరాజు ఆరోపణ" శౌంఠి నాగరాజు పెడన నియోజకవర్గం ఇంచార్జ్ , స్టేట్ ఓబీసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి ఆధునిక భారత నిర్మాణం వరకు కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించింది. రైల్వేలు, ఎల్ఐసీ, ఇస్రో, రా ఏజెన్సీ, రక్షణ రంగం, ఐటి రంగం, విద్యా సంస్థలు ప్రతి రంగంలో దేశ గౌరవాన్ని పెంచేలా ప్రజలకు ఉపయోగపడే సంస్థలను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుంది.కానీ గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం, ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను పోర్టులు, హార్బర్లు, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు, మెడికల్ కాలేజీలు, పవర్ ప్లాంట్లు ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను కొద్ది మంది కార్పొరేట్లకు దోచిపెడుతోంది.గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగు నింపిన ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ యొక్క చారిత్రాత్మక నిర్ణయం. 20 సంవత్సరాల క్రితం డా. మన్మోహన్ సింగ్ గారి నేతృత్వంలో, సోనియా గాంధీ గారి నాయకత్వంలో, దివంగత మహానేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామం నుంచి ఈ పథకం పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభమైంది. నేటికి దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలు ఈ పథకంపై ఆధారపడి జీవిస్తున్నాయి.మహాత్మా గాంధీ గారి పేరుతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ( ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ ) కింద ప్రతి గ్రామీణ కుటుంబానికి కనీసం 100 రోజుల పని కల్పించాలనే ఉద్దేశంతో ఈ పథకం అమలులోకి వచ్చింది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరిగి, పట్టణాల వైపు వలసలు తగ్గాయి.కానీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తోంది. పదేళ్ల పాలనలో జాబ్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి, ప్రతి రైతుకు సంవత్సరానికి 100 రోజులు పని కల్పించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఈ రోజు 50 రోజులు కూడా పని కల్పించలేని పరిస్థితి నెలకొంది.ఇప్పుడు మహాత్మా గాంధీ గారి పేరు తొలగించాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి వి. బి. జి. ఆర్. ఏ.ఎం. జి.అనే కొత్త పథకాన్ని తీసుకువస్తూ, 120 రోజులు పని కల్పిస్తామని చెబుతున్నారు. ఉన్న పథకానికే పని ఇవ్వలేని మీరు, కొత్త పథకంలో ఎలా 120 రోజులు పని కల్పిస్తారు? ఇది ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు.అత్యంత ప్రమాదకరమైన విషయం ఏమిటంటే ఇప్పటివరకు ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా నిధులు సమకూర్చేది. కానీ ఇప్పుడు 60% రాష్ట్రం, 40% కేంద్రం అనే విధానాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువస్తోంది. గత ఐదేళ్లలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం కలిసి రాష్ట్రాన్ని రూ.11 లక్షల కోట్ల అప్పుల్లో ముంచిన పరిస్థితుల్లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 60% నిధులు ఎలా సమకూర్చగలదు? దీని అర్థం రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఇది పేదలపై మోసం చేసే చర్య. కాంగ్రెస్ పార్టీ ఈ కుట్రను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు.ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గారు "ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర"ను ప్రారంభించి, పథకం మొదలైన బండ్లపల్లి గ్రామం నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన పర్యటిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.అదేవిధంగా, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కూడా దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ఉపాధి హామీ పథకం ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, మోడీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను బట్టబయలు చేస్తున్నారు.మోడీ ప్రభుత్వం తక్షణమే ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలి. లేకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి భారీ స్థాయిలో రాస్తారోకులు, ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా స్పష్టంగా హెచ్చరిస్తున్నాం.

# దేశం సంక్షోభంలో ఉన్నా కేంద్ర బడ్జెట్ ఆశాజనకంగా ఉంది బీజేపీ నేతలు వెల్లడి

**కాకినాడ, ఫిబ్రవరి 5 న్యూస్ ( మీ వార్త ప్రతినిధి)** కాకినాడ దేశంలో అనేక అవాంతరాలను ఎదుర్కొని సంక్షోభంలో ఉన్నా 2026బి 27 సంవత్సరానికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దేశ బడ్జెట్ ఆశాజనకంగా ఉందని బీజేపీ నేతలు వెల్లడించారు. దేశంలోని కీలక రంగాలకు అత్యధిక శాతం నిధులు కేటాయించిందని వారు వెల్లడించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి గురువారం కాకినాడలోని స్థానికంగా ఉన్న ఓ హాలులో బీజేపీ నేతలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ పైన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ గత ఏడాది ఐటీ వసూలు తగ్గడం, జీఎస్టీ తగ్గింపు వల్ల కేంద్రంలోని ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులుఎదుర్కొందన్నారు. వాటి అంతటిని సరిచేస్తూ కేంద్ర బడ్జెట్ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టడం ఎంతో ఆశాజనకంగా ఉంటుందని నల్లమిల్లి హర్షం వ్యక్తం చేశారు. 53 లక్షల 47 వేల కోట్లకు పైగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టగా దీనిలో రక్షణ శాఖకు 2 రెండు లక్షల 55 వేల కోట్లు, రవాణా శాఖకు 5 లక్షల 98 వేల కోట్లు, రైల్వే రెండు లక్షల ఎనిమిది వేల కోట్లు, పర్యావరణానికి ఐదు లక్షల 165 కోట్లు, వ్యవసాయ రంగానికి 1 కోటీ 53 లక్షల కోట్ల రూపాయలు, వీజీ రాంజి (ఉపాధి హామీ) పథకానికి 92 వేల కోట్లు కాటాయింపులు చేసింది చెప్పారు. ఐటీ రంగ అభివృద్ధికి ఆయా కంపెనీలకు 2047 వరకు పన్ను రాయితీని కల్పించినట్లు చెప్పారు. దేశీయ ఉత్పత్తులైన ఖాదీ, చేనేతకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు రామకృష్ణారెడ్డి చెప్పారు. ఈ బడ్జెట్ దేశ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నల్లమిల్లి వివరించారు. ఈ సమావేశంలో బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, బీజేపీ నాయకులు యెనిమిరెడ్డి మాల కొండయ్య, గట్టి సత్యనారాయణ, కుండల సాయికుమార్ గోడి సత్యవతి, పెండెం శ్రీదేవి, దువ్వూరి సుబ్రహ్మణ్యం, యార్లగడ్డ రామ్ కుమార్, చక్క రమేష్, గోడి వెంకట్, అపర్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన వడ్డీ రఘురాం నాయుడు.



**తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 05 (మీ వార్త ప్రతినిధి)** భీమవరంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కుమారుడి వివాహ వేడుకలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు మాజీ సీఎం జగన్ ను హెలీ ప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంలో నియోజకవర్గంలో వడ్డీ రఘురాం చేస్తున్న కార్యక్రమాలను పార్టీ అధినేతకు వివరించినట్లు వడ్డీ తెలిపారు.

## ఘనంగా సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడో వార్షికోత్సవం



**సామర్లకోట, ఫిబ్రవరి 05:- (మీ వార్త ప్రతినిధి)** సామర్లకోట బ్రాంచ్ ఆఫీస్ సుందరా భవన్ లో ఘనంగా సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ మూడో వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ విలేకరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ వ్యవస్థాపకులు,అధ్యక్షులు కొంగు. సందీప్ రాజ్ మాట్లాడుతూ మన యూనియన్ మూడో వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమని అందరూ యూనియన్ సభ్యులు కలిసికట్టుగా సమైక్యంగా ఉండాలని ఒకరికి ఒకరు సహకరించుకోవాలని యూనియన్ లో ఎటువంటి సమస్య ఉన్న మీ అందరికీ అండదండగా ఉంటానని మన యూనియన్ గురించి గానీ, మన యూనియన్ విలేకరుల గురించి గానీ, ఎవరన్నా ఇబ్బంది పెట్టిన తప్పుగా మాట్లాడిన మన యూనియన్ లాయర్లచే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు కొంగు సందీప్ రాజ్ తెలియజేశారు.

# ఉపాధి హామీ పాత చట్టాన్ని కొనసాగించాలి

**వివిజిఆర్ఏఎంజి క్రొత్త చట్టాన్ని ఉపసంహరించాలని మండల కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా**




**కాకినాడ రూరల్ ఫిబ్రవరి 5 న్యూస్: (మీ వార్త ప్రతినిధి)** కాకినాడ ప్రస్తుతం ఉన్న ఉపాధి హాక్కును హరిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం క్రొత్తగా తీసుకొచ్చిన విబిజిఆర్ ఏఎం జిపథకాన్ని ఉపసహరించాలని 2005 మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్నే " కొనసాగించాలని సిపిఎం పార్టీ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ సర్పవరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద రూరల్ పార్టీ పెద్దఎత్తున ధర్నా నిర్వహించింది. ఎమ్మార్వో కార్యాలయం వద్దజరిగినధర్నాకార్యక్రమంలో పార్టీ రూరల్ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో వామపక్షపార్టీల కృషితో సిపిఎం పార్టీ చొరవతో గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిందన్నారు. అన్నిపార్టీల ఆమోదంతో ఈపథకానికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా నామకరణం జరిగిందని గుర్తుచేశారు. కానీ నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ కక్షతో మహాత్మా గాంధీ పేరును తొలగించడం, దాని స్థానంలో వి బి జి ఆర్ ఏ ఎం జి పేరుపెట్టి గాంధీని మరోసారి హత్య చేశారని ఆయన అన్నారు. పాత చట్టాన్ని( 2005 )కొనసాగించాలని, కేంద్రం తెచ్చిన కొత్త చట్టాన్ని విరమించాలని నాగేశ్వరావు డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12 న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు సిపిఎం పార్టీ మద్దతుగా నిలుస్తుందని ఆయన తెలియజేశార సమావేశానికి అధ్యక్షత వహించిన చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం 90 శాతం నుంచి 60 శాతం నిధులు తగ్గించి, 60 రోజులు పాటు విరామం ప్రకటించి, ఇప్పుడు ఉన్న పని దినాలు మరింతగా తగ్గిపోతాయి. 125 రోజులు పనులు కల్పిస్తామని తప్పుడు ప్రకటనలు ఇవ్వడం మోడీకి బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన విమర్శించారు. కష్టజీవుల మీద ఉపాధి కల్పించే హక్కుల మీద కేంద్ర ప్రభుత్వం దాడులు చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రతిపక్ష నాయకుడు జగన్ లు స్పందించకపోవడం, ప్రజా సమస్యలు వీరికి కనబడకపోవడం వింతగా ఉందన్నారు. లడ్డులో కల్తీ అని, రోజూ తిట్టుకోవడానికి దాడులు చేసుకోవడానికి కేటాయించే సమయాన్ని ప్రజా సమస్యల పరిష్కారంపై వీరు దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్చేశారు. ఈకార్యక్రమంలో ఇంద్రపాలెం పార్టీ నాయకులు చిట్టూరి విజయ్ కుమార్, పరిశ్రమల ప్రాంత కార్యదర్శి తొట్టిపూడి రాజాలు మాట్లాడుతూ ఉపాధిచట్టాన్ని రక్షించుకోవడం కోసం , కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో చీడిగ పార్టీ నాయకులు జుత్తుగ శ్రీనివాస్, సెంటర్ శాఖ కార్యదర్శి కె వీరబాబు, సత్యనారాయణ రెడ్డి, అంకం సుబ్రహ్మణ్యం, వాసంశెట్టి చంద్రరావు, ఆదర్శ, నూకరాజు, త్రిమూర్తులు, ఉపాధి కార్మికులు భవాని, మంగ, మనమ్మ, సత్య కుమారి, దెయ్యాల దుర్గాదేవి, సుభద్ర, పాలెపు గంగ, కొమ్మిరెడ్డి బేబీ, చిట్టిమేను ప్రసాద్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంతకాలతో కూడిన వినతి పత్రాలను ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ ఐ కు అందజేశారు.

## సుగాలీలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి



**పుల్లల చెరువు, ఫిబ్రవరి 5 ( మీ వార్త )** మండలంలోని చిన్న పీఆర్సీ తండా గిరిజనుల(సుగాలీలు)కు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మండల కార్యదర్శి గోపవరపు గురునాధం ఆధ్వర్యంలో చిన్న పీఆర్సీ తండా సుగాలీలు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పీఆర్సీ తండా సిపిఐ శాఖ కార్యదర్శి దేవసోత్ మంత్రు నాయక్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నివాసముంటున్నామని, కానీ మా గ్రామ ప్రజలకు ఇంటి స్థలాలు లేక సరైన ఇల్లు లేక పూరిగుడిసెల్లో తలదాచుకుంటూ ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ దుర్భర జీవితాలు గడుపుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నామని ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా బాధలు గుర్తించి మాకు నివాసయోగ్యమైన ఇంటి స్థలాలు మంజూరు చేసి, గృహాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పూర్ణకంటి తిరుమలయ్య మాట్లాడుతూ చిన్న పీఆర్సీ తండా నివాసులు ఇంటి స్థలాలు వెంటనే మంజూరు చేసి ప్రభుత్వమే వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు గ్రామస్థులతో తహసిల్దార్ పుల్లారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. డిప్యూటీ తహసిల్దార్ పుల్లారెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తామని, పదవతేదీ గ్రామాన్ని సందర్శించి అర్హులైన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పీఆర్సీ తండా గ్రామస్థులు బాణావత్ మేగ్లీ బాయి, భారతి బాయి, పీకే బాయి, ఆత్మా నాయక్, వస్త్రం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**పుల్లల చెరువు, పిబ్రవరి 5 ( మీ వార్త )** మండలంలోని ఐటివరం పంచాయతీలో గల చౌటపాచర్ల గ్రామంలో మండల టిడిపి కన్వీనర్ పోట్ల గోవిందు గురువారం పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రభుత్వ రాజముద్రలతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలను ఆయన రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రవి, వి ఆర్ ఓ రవీంద్ర నాయక్, వి ఆర్ ఏ కోటయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపాటి ఏడుకొండలు, సిద్దెనపాలెం సుబ్బారావు, సంజీవరెడ్డి, మాకం గోవిందయ్య, సబకాని పెద్ద ఈశ్వరయ్య, మాకు నారాయణ, మాకం వాసు, నరేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న ప్రతి వైద్యుడు మెడికల్ కౌన్సిల్లో నమోదయి ఉండాలి

**ఎంబిబిఎస్ మాత్రమే నమోదు చేసి పీజీ నమోదు చేయకుండా విధులు**

**ఆరోగ్య భద్రతకు భంగం కలిగిస్తే చర్యలు జిల్లా ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి**



**రాజేంద్రనగర్, (మీ వార్త ప్రతినిధి) డిసెంబర్ 05,** రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న ప్రతి వైద్యుడు తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో నమోదయి ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి తెలిపారు. రంగారెడ్డి జిల్లా లో గురువారం జిల్లా వైద్యురాలు డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్ లో పనిచేస్తున్న ప్రతి వైద్యుడు తప్పనిసరిగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో నమోదయి ఉండాలన్నారు. ఇటీవల నిర్వహించిన తనిఖీలలో కొన్ని ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో నమోదు కాకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించడం జరిగిందని, కొంతమంది వైద్యులు ఎంబిబిఎస్ మాత్రమే నమోదు చేసి తమ పీజీ అర్హతలను నమోదు చేయకుండా విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ పరిస్థితి వైద్య నిబంధనలకు విరుద్ధమని, ప్రజల ఆరోగ్య భద్రతకు భంగం కలిగే అంశమని అన్నారు. కావున జిల్లాలోని అన్ని ప్రైవేటు వైద్య సంస్థల్లో సంపూర్ణ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తనిఖీల సమ యంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్లోన మోదు కానీ వైద్యులు, లేదా అర్హతలు పూర్తిగా నమోదు చేయకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లయితే సంబంధిత వైద్యులు, ఆసుపత్రుల నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు తమ వద్ద పనిచేస్తున్న అందరు వైద్యుల బి ఎం సి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, అర్హత నమోదు పత్రాలు, ఉన్నాయో లేదో వెంటనే పరిశీలించుకొని లోపాలుంటే తక్షణమే సరిదిద్దుకోవాలని వైద్యాధికారి సూచించారు.

## కోడూరు తహసిల్దార్ కార్యాలయం విధులు భేష్

**డిఆర్ఓ.. కె.చంద్రశేఖర రావు.**



**(కృష్ణా జిల్లా మీ వార్త ఫిబ్రవరి 5)** జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) శ్రీ కె. చంద్ర శేఖర్ రావు గారు 05.02.2026 న కోడూరు తహసీల్దార్ కార్యాలయాన్ని సాధారణ కార్యాలయ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వహణ, రికార్డుల సంరక్షణ, పరిపాలనా విధానాలను డీఆర్ఓ సమీక్షించారు. వివిధ విభాగాలను పరిశీలించి, సిబ్బందితో కార్యాలయ పనితీరుపై చర్చించారు. కార్యాలయ నిర్వహణ సంతృప్తికరంగా ఉందని పేర్కొంటూ, సమగ్రంగా కార్యాలయ పనితీరుపై డీఆర్ఓ గారు సంతృప్తి వ్యక్తం చేశారు.

## లేబర్ కోడ్ వివరణ పుస్తకాలు మరియు సమ్మె మద్దతు పిలుపు కరపత్రాలు పంపిణీ



**తిరువూరు ఫిబ్రవరి 5 (మీ వార్త ప్రతినిధి)** దేశంలోని అన్ని రంగాల కార్మికుల హక్కులను కాలరాస్తు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరగబోవు సమ్మెకు మద్దతుగా కరపత్రాలను మరియు లేబర్ కోడ్లను గురించి తెలియజేసే పుస్తకాలను గురువారం విస్సన్నపేటలో సిఐటియు మరియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మర్రిబోయిన అప్పారావు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గంజినబోయిన రాము బిల్డింగ్ వర్కర్ సీనియర్ విసన్నపేట మండల సెక్రెటరీ పోతురాజు శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ మంగపతి జాయింట్ సెక్రెటరీ పోతురాజు సత్యనారాయణ వెంకటేశ్వరరావు ఎస్.కె భాషా ఎస్.కె రసూల్ చాకమూడి మురళీకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# 12 వ తేదీ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి!

**ఎఐటియుసి పిలుపు!**

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి 05 (మీ వార్త ప్రతినిధి)** లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి ఏరియా అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు పిలుపునిచ్చారు. గురువారం ఏరియా సమితి సమావేశం సిపాయిపేట భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో జరిగింది. అధ్యక్షత వహించిన ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు కార్మిక హక్కులను నీరుకార్చాయని అన్నారు.కొత్త లేబర్ కోడ్లు కార్మికులను యజమానులకు వెట్టి బానిసలుగా మారుస్తున్నాయన్నారు. కార్మికులు తమ హక్కుల పరిరక్షణకు 12 వ తేదీ జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఏరియా సమితి కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెకు దారి తీసిన పరిస్థితులను కార్మికులకు,ప్రజలకు వివరించాలని,సమ్మె సన్నాహక కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొనాలని కోరారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్, ఏరియా సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీ నారాయణ కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, కోశాధికారి అల్లం కుమారస్వామి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ , ఏరియా అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కార్యదర్శి పంతం రామకృష్ణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి కోడె సాయి బాలాజీ,కోశాధికారి మాదు శ్రీనివాస్,ఎఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు కొడమంచిలి చంద్రరావు,మండెల రామకృష్ణ,తాడేపల్లి వెంకటేష్,టి. కృష్ణంరాజు,యాళ్ళ శ్రీనివాసరావు సత్తిశెట్టి అప్పలరాజు బి.రామమోహన్,మాదాసు సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. బుధవారం ఏరియా భవననిర్మాణ కార్మికసంఘం సర్వసభ్య సమావేశంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ కార్యదర్శి పంతం రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోడె సాయి బాలాజీని సమావేశంలో ఘనంగా సత్కరించారు.



## జడ్జి హోదాలో ఎస్టీ కమిషన్ చైర్మన్ పలు కేసులు విచారణ...



**రంపచోడవరం,ఫిబ్రవరి 5(మీ వార్త ప్రతినిధి):** ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి విజయవాడలోని స్టేట్ కమిషన్ కోర్టులో జడ్జి హోదాలో వివిధ కేసులపై విచారణ నిర్వహించారు.ఈ సందర్భంగా కంకిపాడు డీఎస్పీ,విజయవాడ సీఐ,వెటర్నరీ డైరెక్టర్ సంబంధిత కేసుల్లో హాజరై వాదనలు వినిపించారు.విచారణలో భాగంగా విజయవాడ సీఐ కొన్ని ఎస్.టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయకపోవడం,అలాగే కొన్ని కేసుల్లో గిరిజనులను ఇబ్బందులకు గురి చేసినట్టు రుజువు కావడంతో సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి లేఖ రాయాలని కమిషన్ చైర్మన్ ఆదేశించారు.అదే విధంగా గిరిజనులకు ఎక్కడైనా అన్యాయం జరిగితే రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఉపేక్షించదని,బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే కొన్ని కేసుల్లో తదుపరి విచారణ తేదీలను నిర్ణయించ గా మరికొన్ని కేసుల్లో తీర్పులు (జడ్జిమెంట్స్) వెలువరించారు.షెడ్యూల్డ్ ట్రైబ్స్ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కమిషన్ న్యాయబద్ధంగా, కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

## 10 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతగిరి జడ్పీటీసీ గంగరాజు.





**అనంతగిరి పిబ్రవరి 5 ( మీ వార్త విలేకరి )** అనంతగిరి మండలం లంగుపర్తి పంచాయితీ మెట్టువలస గ్రామంలో 5 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో సి.సి.రోడ్డు,అంగన్వాడి భవనం కు 5 లక్షలు,మొత్తం 10 లక్షల రూపాయలు జిల్లా పరిషత్ జడ్పీటీసీ నిధులు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతగిరి జడ్పిటిసి సభ్యులు దీసరి. గంగరాజు,ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ పల్లే సీమాలే పట్టుకొమ్మలు మారుమూల గ్రామాలు ప్రాంతాలు అభివృద్ధి చెందిన నాడే పరిపూర్ణ అభివృద్ధి ముందుకు సాగుతుంది.ఎన్నో ఏళ్ళ తరబడి అభివృద్ధికి అమడ దూరంలో ఉన్న గ్రామాలు ఇప్పుడిప్పుడే అభివృద్ధికి దారి తీస్తున్నాయి. మెట్టువలస గ్రామంలో వీధి రోడ్డు నిర్మాణానికి, అంగన్వాడీ భవనం మరమ్మతులకు నిధులు కేటాయించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్ని.సన్యాసిరావు,టోకురు సర్పంచ్ కిల్లో.మోస్య, లంగుపర్తి మాజీ ఎంపిటిసి చందర్ రావు,జై భారత్ నాయకుడు బి.చంటిబాబు,వార్డు మెంబెర్ జన్ని.సుబ్బారావు,పెసా ఉపాధ్యక్షులు అప్పారావు, సిపిఎం పార్టీ నాయకుడు జన్ని. భీమన్న, జన్ని. లక్ష్మన్నరావు,రాజు,రాంబాబు,ప్రజలు పాల్గొన్నారు.

# సి.వి.రామన్ టాలెంట్ టెస్ట్‌లో సరస్వతీ విద్యా నికేతన్ విద్యార్థుల ప్రభంజనం

**జిల్లా స్థాయిలో ప్రథమం బహుమతులు కైవసం**

**కోరుకొండ ఫిబ్రవరి 5( మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రముఖ విద్యాసంస్థ సరస్వతీ విద్యా నికేతన్ విద్యార్థులు జిల్లా స్థాయి సి.వి. రామన్ టాలెంట్ టెస్ట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని విద్యానికేతన్ కరస్పాండెంట్ పెనకటి గంగాధరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ పరీక్షలో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎన్. మోక్ష శ్రీ (5వ తరగతి) ,ఆర్. హాసిని (4వ తరగతి) జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాలను, జిల్లాలో ఫస్ట్ సాధించి రికార్డు సృష్టించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెనకటి . గంగాధర్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, విజ్ఞానాన్ని వెలికితీయడంలో మా పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని ఇది పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. నాణ్యమైన విద్యాబోధన, క్రమశిక్షణ ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణ వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని వారు పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతులు సాధించిన మోక్ష శ్రీ, హాసిని లను పాఠశాల కరస్పాండెంట్ పెనకటి.గంగాధర్ రావు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. గ్రామంలోనివిద్యాభిమానులు, తల్లిదండ్రులు విద్యార్థుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సరస్వతీ విద్యా నికేతన్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.



# భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో సీఎం కప్ లో భాగంగా 10వ తారీఖున జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు

**జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి .**

**ఎటపాక,ఫిబ్రవరి 05, మీ వార్త ప్రతినిధి:** గ్రామీణ స్థాయి క్రీడాకారుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన సీఎం కప్ లో భాగంగా ఈ నెల 10వ తారీఖున భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతా యని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో ఎంపిక చేసుకున్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అందరూ కూడా ఈ యొక్క జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని,ఎంపిక పోటీల్లో సెలెక్ట్ అయి, స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజయం సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎక్కువ పతకాలు తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం కలదు. మరిన్ని వివరములకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి నెంబర్ 9966 588 688, 9642 120 130 లను సంప్రదించాలని తెలియజేశారు.

# బి సి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా చిటికిన రమేష్ నియామకం

**కొయ్యలగూడెం.( మీ వార్త ప్రతినిధి)** బి సి చైతన్య సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఏలూరు జిల్లా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన బి సి గౌడ కులానికి చెందిన చిటికిన రమేష్ నియమితులు అయినట్లు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఏలూరు లోని సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు తనకు నియామక పత్రాన్ని అందజేశారు. అని రమేష్ తెలిపారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నూట ముప్పై కులాలు కు పైబడి వున్న బి సి మరియు బి సి ఉపకులాల అభివృద్ధికి తాను కృషిచేస్తాను అని తెలిపారు తనపై ఎంతో నమ్మకంతో తనకు పదవి అందించిన రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు మరియు రాష్ట్ర కమిటీకి తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి సి సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



## చంద్రమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి...



**రంపచోడవరం,ఫిబ్రవరి 05(మీ వార్త ప్రతినిధి):** రంపచోడవరం మండలం బోలగొండ గ్రామనికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కడబాల ప్రకాష్ రావు సతీమణి చంద్రమ్మ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ విషాద వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు బోలగొండ గ్రామానికి వెళ్లి చంద్రమ్మ దశ దిన ఖర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం ప్రకాష్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చరు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. చంద్రమ్మ మృతి ఎంతో బాధాకరం అని కుటుంబానికి ఇది తీరని లోటు కొనియాడారు.ఈ కష్ట సమయంలో ప్రకాష్ రావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడబాల బాపి రాజు,చంద్రు భాస్కర రావు,బొరగా సోమన్న దొర,కారం అబ్బాయి దొర,పండా చెల్లన్న దొర, ఈకా నాగన్న దొర తదితరులు పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## రాష్ట్ర ఉత్తమ పాడి రైతు "నెక్కంటి" మృతి

**రాష్ట్ర ఉత్తమ పాడి రైతు అవార్డు గ్రహీత,**



**ఆలమూరు. పిబ్రవరి 5(మీ వార్త ప్రతినిధి)** రాజమహేంద్రవరం గోదావరి డైయిరీ మాజీ డైరెక్టర్ నెక్కంటి ఆదినారాయణ(85) గురువారం వృద్ధాప్యంతో మృతి చెందారు. ఈయన ఆలమూరు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘానికి మూడు దశాబ్దాలపాటు అధ్యక్షులుగా పని చేశారు. పాడి రైతుల పక్షాన నిలిచారు. రాష్ట్ర ఉత్తమ పాడి రైతు అవార్డును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు శ్రీనివాసరావు తాడేపల్లిగూడెం యూనిట్ ఈనాడు మేనేజరుగా పనిచేస్తున్నారు. చిన్న కుమారుడు ఆనంద్ ఆలమూరులో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. నెక్కంటి ఆదినారాయణ మృతి పట్ల కొత్తపేట,మండపేట ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శులను సన్మానించిన డిప్యూటీ కమిషనర్



**ముమ్మిడివరం ఫిబ్రవరి 5 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గల గోదావరి భవన్ లో పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రడిప్యూటీకమిషనర్ నాగార్జునసాగర్ గారి అధ్యక్షతన జిల్లా పంచాయతీ రాజ్ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లాలో ఇంటి పన్నులు వసూలు పనితీరులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీలలో అత్యధికంగా ముమ్మిడివరం మండలం నుంచి ఐదు గ్రామపంచాయతీలు 100కి 100 శాతం ఇంటి పనులు చేశారు.గ్రామపంచాయతీలు పరిపాలనలో అత్యుత్తమ పనితీరు కనపరిచిన ముమ్మిడివరం మండలం కమిని లంక ఆఫ్ తానేలంక, కర్రీవానిరేవు,సిహెచ్ గున్నేపల్లి మర్లపాలెం పంచాయతీ కార్యదర్శులకు డిప్యూటీ కమిషనర్ వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయబడినవి అలాగే అత్యుత్తమ పన్ను వసూలు చేయబడిన మండల డిప్యూటీ ఎంపీడీవో పి.ఎస్.వి.ఆర్ బ్రహ్మానందం గారిని ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వారి పనితీరుకు గాను ప్రశంసించినారు.ఈ కార్య క్రమంలో కోనసీమ జిల్లా పంచాయతీ అధికారి వారు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గారు జిల్లాలో గల అందరూ డిఎల్.డి.ఓ.లు,అమలాపురం డివిజనల్ పంచాయతీ అధికారి వారు మరియు జిల్లాలో గల అందరూ డిప్యూటీ ఎంపీడీవోలు మరియు అందరు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## ఆకునూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**(కృష్ణా మచిలీ పట్నం మీ వార్త ఫిబ్రవరి 5)** ఆకునూరు గ్రామ సచివాలయా న్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉయ్యూరు మండలం ఆకునూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు తొలిత ఉయ్యూరు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ.



# పెండింగ్ లో ఉన్న భూమి ఆస్తి పత్రాలను డిజిటలైజ్ చెయ్యాలి

పురపాలక సంఘ కమిషనర్ ఎం.ఏసుబాబు

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి 05 (మీ వార్త ప్రతినిధి)** పురపాలక సంఘంలోఇప్పటికి కీ పెండింగ్ లో ఉన్న భూమి,ఆస్థి పత్రాలను డిజిటలైజ్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు అన్నారు.పురపాలక సంఘ కార్యాలయంలో సచివాలయం సెక్రటరీలకు మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు అధ్యక్షతన గురువారం అర్బన్ రి సర్వే పై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అర్బన్ రీ సర్వే లో భాగంగా రాష్టంలో పైలట్ ప్రాజెక్ట్ గా తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఎంపికైందని తెలిపారు.ల్యాండ్ రికార్డ్స్,ఓనర్ షిప్ రికార్డ్స్ లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్యాలయ అధికారులకు సూచించారు.వార్డు లెవెల్ లో ఇప్పటికీ డాక్యుమెంట్ ఇవ్వని ల్యాండ్,బిల్డింగ్ యజమానులు వారికి దగ్గరలోని సచివాలయానికి వెళ్లి ఇంటి డాక్యుమెంట్స్ సబ్మిట్ చేసి తమ ఆస్తికి సంబంధించిన వివరాలను సరిచూసుకోవాలని తెలిపారు.



తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ దేశంలోనే మోడల్ ప్రాజెక్ట్ గా ఉందని ఆయన చెప్పారు.మోడర్న్ డిజిటలైజేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ లో భాగంగా ప్రతి అర్బన్ ప్రాపర్టీకి కి యూనిక్ నెంబర్ ఇవ్వబడుతుందని పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు. పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఇంటి పన్ను, కుళాయి పన్నులు ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించి పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి సీతారాం , మేనేజర్ రవి సుధాకర్, రెవెన్యూ ఆఫీసర్ ప్రసాద్,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జగదీశ్వరరావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్,స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు మేనేజర్ నాగరాజు, సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

## సత్యవరంలో సప్త శక్తి సంఘం సమావేశం




**పాయకరావుపేట, ఫిబ్రవరి 5 : మీ వార్త ప్రతినిధి.** భారతీయ విద్యా కేంద్రం పర్యవేక్షులు కట్టా వీరబాబు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మాసాహెబుపేట, సత్యవరం గ్రామాల్లో సప్త శక్తి సంఘం సమావేశం గ్రామ దేవత గౌరీ దేవి గుడిలో జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది మాతృమూర్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవరం గ్రామంలో ఉన్న ఆర్మీ ఉద్యోగి తల్లి అయిన గర్లంక మణి, వికలాంగుల తల్లి అయిన వెలుగుల లక్ష్మి, భజన గురువైన ఆదిలక్ష్మిలను శాలువాలతో సన్మానించి మెమొంటోలు ఇవ్వడం జరిగింది. నగరంలోని నగర సంకేతాలు నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యా కేంద్రం మాతాజీలు చుట్టూరి దీప్తిస్వరి, బత్తుల వెంకటలక్ష్మి,గర్లంక రేణుక, కంకిపాటి నరసవేనీ, ఆచార్యులు అంకంపేట రమణ పాల్గొన్నారు. కుటుంబ ప్రబోధనం, పర్యావరణ పరిరక్షణ పైనున్న అంశాలపై మాతృమూర్తులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హనుమాన్ ధ్వజం ఇవ్వడం జరిగిందని పర్యవేక్షులు కట్టా వీరబాబు తెలిపారు.

# శివరాత్రి పేరుతో అసాంఘిక కార్యకలాపాలు







గుండాట,పేకాట,కోడిపందాలు జరిపించుటకు ప్రయత్నాలు...

**రాజవొమ్మంగి,ఫిబ్రవరి 5(మీ వార్త ప్రతినిధి)** పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగిలో మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఎంతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిలో ఘనంగ జరుపుకుంటారు.అయితే అదే అదునుగా చూసుకుని ఈనెల15న జరుగు మహాశివరాత్రి ముసుగులో కొంతమంది రాజకీయ నాయకులు గుండాట,పేకాట,కోడిపందాలు జరిపించుటకు జూదరాయుళ్లతో కలిసి తమ జేబులు నింపుకోవడానికి బేరసారాలు జరుపుతునట్లు పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా ఈ ఏజెన్సీ ప్రాంతాలలో చదువుకున్న యువత తల్లిదండ్రులు మరింత ఆందోళన చెందుతున్నారు.ఈ నిషేధిత ఆటలో చదువుకున్న యువత అసాంఘిక కార్యకలాపాలకు భానిసై ప్రక్క దారులు పట్టే అవకాశం ఉందని మరింత అప్పుల పాలయ్యి చెడు వ్యసనాలకు లోనవుతారని యువత తల్లిదండ్రులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.నిషేధిత ఆటలపై పోలీస్ రెవిన్యూ యంత్రాంగం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని పలువురు బాహాటంగా కోరుచున్నారు. గంగవరం మండలంలో ప్రతి సంవత్సరం జరిగే మొల్లేరు మల్లారం జాతరకు రెవిన్యూ మరియు పోలీసు యంత్రాంగం చాకసత్యంతో నిషేధించారని పలు మండలాల గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. అలాగే జడ్డంగిలో శివరాత్రి ముసుగులో నిర్వహించడానికి ప్రయత్నిస్తున్న జూద క్రీడలు పై కూడా అధికారులు ఉక్కు పాదం బిగించాలని పలు గ్రామాల వారు కోరుతున్నారు.

## రైతన్నా-నీకోసం కార్యక్రమంలో భాగంగా చలో అమరావతి వెళ్లే బస్సును జండా ఊపి ప్రారంభించిన పెడన ఎమ్మెల్యే కాగిత




**(పెడన మీ వార్త ఫిబ్రవరి 5)** ఈరోజు పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం నుండి అమరావతికి బయలుదేరిన బంటుమిల్లి రైతులు రైతన్నా-నీకోసం కార్యక్రమంలో భాగంగా చలో అమరావతి వెళ్లే బస్సును జండా ఊపి ప్రారంభించిన పెడన నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు. రైతును రాజును చేయడం వ్యవసాయం లాభసాటిగా మార్చడం, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. కార్య క్రమంలో భాగంగా అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోని రైతు ఇళ్లను సందర్శించి ఐదు కీలక అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు గారు, బంటుమిల్లి మండలం డీసీ చైర్మన్ బొర్రా కాశీ , బంటుమిల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ ఇల్లూరి లీలా , బంటుమిల్లి మండలంలోని నీటి సంఘం అధ్యక్షులు, ప్రెసిడెంట్లు, నెంబర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలకు ప్రజల సహకారం తప్పనిసరి.

సమగ్ర శిక్ష అధనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.శ్యాంసుందర్.



**తాడేపల్లిగూడెం/భీమవరం ఫిబ్రవరి 05 (మీ వార్త ప్రతినిధి)** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పి.శ్యాంసుందర్ పేర్కొన్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో విద్యాంజలి 2.0 జిల్లాస్థాయి అవగాహన సదస్సును ఏ ఆర్ కే ఆర్ మున్సిపల్ పాఠశాల భీమవరం లో గురువారం నిర్వహించారు.ముఖ్యఅతిథి ఏపీసీ పి.శ్యాంసుందర్ మాట్లాడుతూ కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ప్రవేశపెట్టిన విద్యాంజలి 2.0 లో ప్రతి ప్రభుత్వ పాఠశాల తప్పనిసరిగా నమోదు కబడాలన్నారు.పాఠశాలకు అవసరమైన అంశాలను వెబ్ సైట్ లలో పొందుపరచాలన్నారు. విద్యార్థుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సేవలను విద్యాంజలి పోర్టల్ లో నమోదు చేస్తే కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వాలంటీర్లు ముందుకు వచ్చి పాఠశాలల అవసరాలను తీర్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా సీఎంవో వై చంద్రశేఖర్,రిసోర్స్ పర్సన్ గా సమగ్ర శిక్ష ఏఎస్ఓ నారాయణ రాజు, ఇరగవరం ఎంఈఓ-2 ప్రసాద్ రావు, తాడేరు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ కోటేశ్వరరావు వ్యవహరించారు. ఎన్జీవో ప్రతినిధిగా మానవతా సంస్థ భీమవరం ఎడ్యుకేషనల్ డివిజనల్ కన్వీనర్ గోపాల శర్మ, హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారి-2 లు, ఎంపిక చేసిన ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయి రిసోర్స్ పర్సన్లు, మరియు ఏఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

# హిందూ ధర్మం పరిరక్షణ మన అందరి బాధ్యత

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి 05 (మీ వార్త ప్రతినిధి)** హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లిలోని ద్వారకా నగర్ లో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా గురువారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ఆచరించడమే కాకుండా అందులోని గొప్పతనాన్ని ప్రచారం చేయాలన్నారు.ప్రతి హిందువు తన ధర్మాన్ని ప్రచారం చేయాలని కోరారు. ధర్మాన్ని కాపాడితే ఆ ధర్మమే మనలను రక్షిస్తుందన్నారు. ఎవరు చేసిన తప్పులకు, మోసాలకు,అబద్ధాలకు వారు



భూమి మీదే కర్మ ఫలితం అనుభవించక తప్పదన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజల ద్వారా నేను ఈ స్థితికి చేరుకున్నానన్నారు.వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి 1లక్ష రూపాయలు తన కుమారుడు బొలిశెట్టి రాజేష్ని కలిసి తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు.దేవాలయం నిర్మాణానికి అందరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దొంగతనాలు సైబర్ నేరాలపై పై ప్రయాణికులకు అవగాహన




**సామర్లకోట ఫిబ్రవరి 5 న్యూస్. ( మీ వార్త ప్రతినిధి)** సామర్లకోట ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్రయాణీకులకు కొత్త చట్టాలు, దొంగతనాలు , రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు. గురువారం సాయంత్రం స్థానిక సీఐ ఏ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ లో బస్సుల కోసం ఎదురు చూస్తున్న రద్దీగా ఉన్న ప్రయాణికుల వద్దకు పోలీస్ సిబ్బంది చేరుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రయాణికులు రద్దీగా ఉండి ఒక్కసారిగా బస్సులు ఎక్కే సమయంలో దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. అలాగే అలాంటి సమయంలోనే బస్సులెక్కే తొందరలో వాహనాల కదులుతున్న పరిస్థితిని ప్రయాణికులు గమనించలేకుండా ఉండే అవకాశం ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వీటి పట్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సాధ్యమైనంత వరకు ప్రయాణ సమయంలో ఖరీదైన బంగారు ఆభరణాలు ధరించడం, కూడా తీసుకువెళ్లడం మానుకోవాలన్నారు. ఇంకా ప్రయాణికులకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ అడపా గరగారావు, ట్రాఫిక్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు భద్రత

ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం

**చింతూరు,ఫిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉచితార్ శిక్ష అభియాన్ (పీఎం - ఉష) ఆర్థిక సహకారంతో ఒకరోజు జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన,ప్రార్థన గీతంతో సదస్సును ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం అధ్యక్షత వహించి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ భావి తరాల కోసం ప్రకృతి సంపదను కాపాడుకోవాలని,జీవవైవిధ్య పరిరక్షణతో నే భవిష్యత్ తరాలకు భద్రత అని, పర్యావరణ సమతుల్యత, అడవులు,వన్యప్రాణుల సంరక్షణ వంటి లక్ష్యాలపై అవగాహన పెంపొందించేందుకు జీవ వైవిధ్యం పై జాతీయ సదస్సు ఉపయోగపడుతుంద న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు మాట్లాడుతూ గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ ను నిర్వచిస్తూ పర్యావరణ అసమానతలకు మానవులు ప్రధాన కారణమనీ,దీని సమతుల్యతుకు చేయాలి అంటే మొక్కలను అధికంగా పెంచాలని కోరారు. రాజమండ్రి ప్రభుత్వ అటానమస్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఏ.శ్రీనివాసరావు, కర్నూలు రాయలసీమ యూనివర్సిటీ నుండి బోటనీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.




వెంకటరత్నం,సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.డి.మాధవ్, చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.రమేష్ బాబు ముఖ్య వక్తలుగా విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవ వైవిధ్యం ఎదుర్కొంటున్న సవాళ్లను,వాతావరణ మార్పుల ప్రభావం, అడవులు - వన్యప్రాణుల సంరక్షణ, జీవావరణ సుస్థిర వినియోగం వంటి అంశాలను వివరించారు.అనంతరం ముఖ్య వక్తలను కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు శాలువ ఫ్లవర్ ప్లాంట్ లతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు,

## దుత్తలూరు లో వ్యాక్సిన్ వికటించి మూడు నెలల చిన్నారి మృతి????



**నెల్లూరు, దుత్తలూరు ఫిబ్రవరి-05 (మీ వార్త ప్రతినిధి) :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, దుత్తలూరు మండలం, భైరవరం ఎస్సీ కాలనీలో విషాద ఘటన చోటు చేసుకుంది.మూడు నెలల చిన్నారికి ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. అదే రోజు రాత్రికి చిన్నారి మృతి చెందింది.వ్యాక్సిన్ వికటించిందంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ చేస్తున్నారు.వ్యాక్సిన్ వల్ల కాదు, ఇతర కారణాలేనని వైద్యాధికారి స్పష్టం చేశారు. ఆరోగ్య సిబ్బందిపై ఒత్తిడి పెరగడంతో పోలీసులకు వైద్యాధికారి ఫిర్యాదు చేయడం జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాల సేకరణ సేకరించి పోస్టుమార్టం నిమిత్తం చిన్నారి మృతదేహాన్ని ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక తర్వాత మృతి కారణాలపై స్పష్టత ఇవ్వనున్న పోలీసులు.



# సందేశంతో సుమతీ శతకం

అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'సుమతీ శతకం' నేడు ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. ఎం.ఎం.నాయుడు దర్శకత్వంలో సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నది. ఈ సందర్భంగా గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సకుటుంబ కథా చిత్రమిదని, వినోదానికి పెద్దపీట వేశామని హీరో అమర్దీప్ చౌదరి అన్నారు. ఈ కథలో అంతర్లీనంగా చక్కటి సందేశం ఉంటుందని దర్శకుడు ఎం.ఎం.నాయుడు పేర్కొన్నారు. అందరికి అందుబాటులో ఉండేందుకు సింగిల్ స్క్రీన్స్‌లో 100, మల్టీప్లెక్స్‌లో 150 రూపాయలుగా టికెట్ ధరలను నిర్ణయించామని నిర్మాత తెలిపారు. టేస్టీ తేజ, మహేష్ విట్ట, జేడీవీ ప్రసాద్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సుభాష్ ఆనంద్, రచన-దర్శకత్వం: ఎం.ఎం.నాయుడు.

# రియా చక్రవర్తి రీఎంట్రీ



బాలీవుడ్ హీరో సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య ఉదంతం యావత్ దేశాన్ని కలచివేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన ప్రేయసి రియా చక్రవర్తి జైలు జీవితాన్ని గడిపారు. అయితే సుశాంత్ ఆత్మహత్య విషయంలో రియా చక్రవర్తికి ఏం సంబంధం లేదని తీర్పు వెలువరిస్తూ గత ఏడాది సీబీఐ కేసును మూసి వేసింది. ఈ నేపథ్యంలో గత ఏడాది కాలంగా బాలీవుడ్‌లో రీ ఎంట్రీ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది రియా చక్రవర్తి. చివరకు నెట్‌ఫ్లిక్స్ ఫ్యామిలీ బిజినెస్ వెబ్ సిరీస్‌లో అవకాశం దక్కించుకుంది. ఇటీవలే ఈ సిరీస్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రియా చక్రవర్తి సోషల్‌మీడియాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఏడేళ్ల విరామం తర్వాత తిరిగి కెమెరా ముందుకు రావడం ఆనందంగా ఉందని, ఈ క్షణాలను నమ్మలేకపోతున్నానని, కెరీర్ ముగిసిపోతుందనుకునే తరుణంలో తన ధైర్యమే కాపాడిందని రియా చక్రవర్తి పోస్ట్‌లో పేర్కొంది.



# ఉదయ్‌పూర్‌లో పెళ్లి

## 26న విజయ్-రష్మికల వివాహం

గత ఏడాది అక్టోబరులో విజయ్ దేవరకొండ రష్మికా మందన్నాల నిశ్చితార్థం జరిగినప్పట్నుంచి వీరి వివాహ తేదీ ఎప్పుడు? అనే విషయంపై చర్చ మొదలైంది. ఈ నెల 26న ఈ ప్రేమికులు... భార్యాభర్తలు కానున్నారు. రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్ వీరి పెళ్లికి వేదిక కానుంది. ఇంకా 20 రోజులే ఉన్నందున ఇటు విజయ్ అటు రష్మిక కుటుంబ సభ్యులు జోరుగా పెళ్లి పనులతో బిజీగా ఉన్నారు. ఇరువైపు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి జరగనుంది. అలాగే హైదరాబాద్‌లో మార్చి 4న సినీ, రాజకీయ ప్రముఖులు, ఇతర సన్నిహితుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయాలనుకుంటున్నారని సమాచారం. ఇక గతంలో 'గీత గోవిందం, డియర్ కామ్రేడ్' చిత్రాల్లో విజయ్‌రష్మిక జంటగా నటించిన సంగతి గుర్తుండే ఉంటుంది. తాజాగా వీరి కాంబినేషన్‌లో మూడో సినిమాగా 'రణబాలి' రూపొందుతోంది. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది.

# అలా జరగాలని కోరుకోండి!

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. పునర్జన్మలతో ముడిపడిన ఈ కథలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారని సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా దీపికా పడుకోన్ నటిస్తున్నది. కీలకమైన అతిథి పాత్రలో మృణాల్ ఠాకూర్ కనిపించనుందని ప్రచారం జరుగుతున్నది. ఈ భామ ఇప్పటికే షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నదని వార్తలొచ్చాయి. వీటిపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది మృణాల్ ఠాకూర్. అల్లు అర్జున్-అట్లీ ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతున్నది? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు మృణాల్ బదులిచ్చింది. 'నిజంగా నేను ఆ సినిమాలో నటిస్తున్నానా? అలాంటి అద్భుతం జరగాలని మీరు ప్రార్థించండి. ఒకవేళ ఈ వార్త నిజమైతే మనందరం సెలబ్రేట్ చేసుకుందాం' అంటూ కాస్త వ్యంగ్యంగా సమాధానమిచ్చింది. దీంతో ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌లో మృణాల్ ఠాకూర్ ఇంకా ఖరారు కాలేదని, ఇప్పటివరకు వచ్చిన వార్తలన్నీ పుకార్లేనని తేలిపోయింది. అయితే రెండో నాయిక పాత్ర కోసం జాన్వీకపూర్‌తో పాటు మృణాల్ పేరును చిత్ర బృందం పరిశీలిస్తున్నదని ఫిల్మ్‌నగర్ టాక్.



# హీరో అంటే కేవలం హీరోయిజమే కాదు: ఆనంద్ దేవరకొండ

"నటీనటులకు తొలి సినిమా ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అలాగే యూనిట్ కష్టం కూడా తెలుసు. అందుకే 'శ్రీ చిదంబరంగారు' ఈవెంట్‌కి వచ్చాను. ఈ మూవీ టీజర్ ఎంతో నచ్చింది. హీరో అంటే కేవలం హీరోయిజమే కాదు. జనాలకు నమ్మకం కూడా ఇవ్వాలి. ఈ సినిమా ఇంటెన్షన్ అదే. ఈ మూవీలో హీరో పాత్ర చేయడం చాలా కష్టం. కానీ, వంశీని చూశాక ఎంతో కన్విన్సింగ్‌గా అనిపించింది. ఇలాంటి సినిమాలను మన ప్రేక్షకులు ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని హీరో ఆనంద్ దేవరకొండ తెలిపారు. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరంగారు'. వినయ్ రత్నం దర్శకత్వం వహించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించిన ఈ మూవీని వంశీ నంది పాటి నేడు విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుకకి సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి, ఆనంద్ దేవరకొండ, నిర్మాత, నటి నిహారిక కొణిదెల అతిథులుగా హాజరై, 'శ్రీ చిదంబరం గారు' సక్సెస్ అవ్వాలని ఆకాంక్షించారు. వంశీ నంది పాటి మాట్లాడుతూ "ఇన్‌సెక్యూరిటీని దాటి జీవితంలో ఎలా ఎదగాలి అనేది ఈ చిత్రకథ. అన్నీ కోల్పోయాం అనుకునేవాళ్లకు స్ఫూర్తి, ధైర్యం నింపే సినిమా ఇది" అని చెప్పారు. "హీరో కావాలనే నా కల 'శ్రీ చిదంబరంగారు'తో నెరవేరింది" అన్నారు వంశీ తుమ్మల.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512